# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 286 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శుక్రవారం 28-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




మాక్ అసెంబ్లీ నడిపిన తీరుకు విద్యార్థులపై ప్రశంసలు 2లో



ఫోన్ ట్యాపింగ్ కేసు... కేసీఆర్ ఓఎస్డీని విచారించిన సిట్

### తిరుమలకు రూ.9 కోట్ల భారీ విరాళం..

మరోసారి దాతృత్వం చాటుకున్న రామలింగరాజు మంతెన




2

కుమార్తె నేత్ర, అల్లుడు వంశీ పేరిట విరాళం అందజేత

2012లోనూ రూ.16 కోట్లు విరాళం ఇచ్చిన రాజు

### ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 లక్షలు వసూలు చేసి హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ



2

డబ్బులు వసూలు చేసిన మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ

### తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది : మద్యం షాపులపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు




2

ఇలాగే పెంచితే తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్య



### శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..

## అధికారులకు సున్నిత హెచ్చరిక


కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి

2లో

కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య

సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ



# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'
- 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ

### నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'

- స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోదంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన సభ
- రెండు కీలక బిల్లులపై వాడివేడి చర్చ.. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు
- పిల్లల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మా ణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శ నంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో మిగతా..2లో

### లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా..



2

అసెంబ్లీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మాక్ అసెంబ్లీ నిర్వహించిన 175 నియోజకవర్గాల విద్యార్థులు

మా ఎమ్మెల్యేల కన్నా మీరే బాగా చేశారన్న సీఎం చంద్రబాబు

28 ఏళ్లకే ఎమ్మెల్యే అయ్యానని గుర్తుచేసుకున్న సీఎం

ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని విద్యార్థులకు పిలుపు

# హైదరాబాద్ దేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్..

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యం

- ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్
- హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- భారత లక్ష్యాలను చేరుకోవడంలో భాగస్వామిగా ఉండాలి
- విమానాల నిర్వహణ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది
- సాఫ్రన్ గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు మా అభినందనలు



హైదరాబాద్‌లో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా హైదరాబాద్ జీఎంఆర్ ఎయిరోపార్క్ (ఎస్ఈజెడ్) లో నెలకొల్పిన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొని ప్రసంగించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు - హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. మిగతా..2లో

### 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్



2లో

రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్

కులగణన ఆదర్శమని రాహుల్ గాంధీ చెప్పారు కానీ ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని వ్యాఖ్య

హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపణ

### రిజర్వేషన్‌తో జాక్‌పాట్.. తెలంగాణలో ఒకే కుటుంబానికి సర్పంచ్, రెండు వార్డు పదవులు!



2

- వికారాబాద్ జిల్లాలో.. గ్రామంలో ఒకే కుటుంబానికి పంచాయతీ పగ్గాలు
- ఎస్టీ రిజర్వేషన్‌తో మారిన భీమప్ప కుటుంబం తలరాత
- గ్రామంలో ఒకే ఒక్క ఎస్టీ కుటుంబం ఉండటంతో కలిసొచ్చిన అదృష్టం
- సర్పంచ్‌తో పాటు రెండు వార్డు సభ్యుల పదవులు కూడా వారివే

## డిసెంబరు 6 నుంచి అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన...

### అప్పుడు గూగుల్ తెచ్చారు... ఈసారి ఏంటి?

- మరోసారి అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన
- డల్లాస్‌లో 8 వేల మంది ప్రవాసాంధ్రులతో భారీ సమావేశం
- 8, 9 తేదీల్లో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ.
- ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన
- గత పర్యటనలో గూగుల్ పెట్టుబడి.. ఈసారి పర్యటనపై పెరిగిన అంచనాలు



గత అమెరికా పర్యటనలో టెక్ దిగ్గ జం గూగుల్‌ను ఆంధ్ర ప్రదేశ్‌కు తీసు కొచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇప్పుడు మరోసారి అమెరి కా పయ నమయ్యారు. డిసెంబర్ 6 నుంచి ఆయన పర్యటన ప్రారంభం కానుం డటంతో, ఈసారి రాష్ట్రానికి ఏ భారీ పరిశ్రమను తీసుకువస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను మిగతా..2లో



### చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్

టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన

18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయా రైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంట కూ గిట్టు బాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతు లు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

### కొనసాగుతున్న మావోయిస్టుల లొంగుబాటు పర్వం.. మరో 41 మంది సరెండర్




2

- ఈ 41 మందిలో 39 మంది సౌత్ సబ్-జోనల్ బ్యూరోకు చెందినవారు
- మిగిలిన కేడర్ కూడా త్వరలోనే లొంగిపోతుందని ఎస్పీ జితేంద్ర యాదవ్ ఆశాభావం వ్యక్తం

# యూపీఎస్సీకి 100 ఏళ్లు...

### ఢిల్లీలో ఘనంగా ప్రారంభమైన శతవార్షికోత్సవ వేడుకలు

- వందేళ్లు పూర్తి చేసుకున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- వేడుకల ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఓం బిర్లా, జితేంద్ర సింగ్
- నియామక వ్యవస్థల బలోపేతంపై రెండు రోజుల జాతీయ సదస్సు




దేశంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకా లకు అత్యున్నత ప్రామాణి కంగా నిలిచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో శతవార్షికోత్సవం ఘనంగా ప్రారంభ మైంది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు మిగతా..2లో

### సీఎం పీఠంపై పట్టువీడని డీకే శివకుమార్.. రంగంలోకి రాహుల్ గాంధీ



2

రాహుల్ గాంధీని కలిసేందుకు డీకే శివకుమార్ ప్రయత్నాలు

వేచి ఉండండి.. మీకు నేను కాల్ చేస్తానంటూ రాహుల్ గాంధీ సందేశం

మరోసారి ఢిల్లీ వెళ్లనున్న డీకే శివకుమార్

## తిరుమలకు రూ.9 కోట్ల భారీ విరాళం..
## మరోసారి దాతృత్వం చాటుకున్న రామలింగరాజు మంతెన

తిరుమల శ్రీవారికి ప్రవాస భారతీయుడు రామలింగరాజు మంతెన రూ.9 కోట్ల భారీ విరాళాన్ని అందజేశారు. తిరుమలలోని పీఏసీ 1, 2, 3 యాత్రికుల వసతి సముదాయాల ఆధునికీకరణ పనుల కోసం ఈ విరా ళాన్ని అందించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) తెలిపింది. తన కుమార్తె నేత్ర, అల్లుడు వంశీ పేరిట ఆయన ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ, సా మాన్య భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చిన దాతకు కృత జ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ రామలింగరాజు నుంచి ఇలాంటి గొప్ప విరాళాలు అందుతాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అప్పల నాయుడు, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. రామలింగరాజు మంతెన టీటీడీకి భారీగా విరాళం ఇవ్వడం ఇది రెండోసారి. గతం లో 2012వ సంవత్సరంలోనూ ఆయన రూ.16 కోట్లను విరాళంగా అందజేశారు. కాగా, ఇటీవల ఆయన కుమార్తె నేత్ర, ఎన్నారై వంశీ గాదిరాజుల వివాహం ఉదయ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే.

## ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 లక్షలు వసూలు చేసి
## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ

హైదరాబాద్ నగరంలో మరో ఐటీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరిట ఒక్కో విద్యార్థి, నిరుద్యోగి నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసి కంపెనీ డైరెక్టర్ పరారైనట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు చేసింది.రూ.3 లక్షలు చెల్లిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామని ఈ సంస్థ నమ్మబలికింది. దీంతో వందలాది మంది డబ్బులు చెల్లించారు. విద్యార్థులను మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో కంపెనీ డైరెక్టర్ స్వామినాయుడు పరారయ్యాడు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు.

## తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది
## : మద్యం షాపులపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ఈరోజు సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 175 నియోజకవర్గాల నుంచి ఎంపికైన విద్యార్థులు నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాక్ అసెంబ్లీని తిలకించిన అనంతరం సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సభను నడిపిన తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. "మా ఎమ్మెల్యేలు కొన్నిసార్లు తడబడతారు. కానీ, మీరు మాత్రం ఏమాత్రం తడబడకుండా ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడారు. మీ ప్రతిభ అభినందనీయం" అని అన్నారు. బాధ్యత, చైతన్యం పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "28 ఏళ్లకే నేను ఎమ్మెల్యే అయ్యాను. లెక్చరర్ ఉద్యోగంలో చేరమని మా వైస్ ఛాన్సలర్ అడిగితే, నేను ఎమ్మెల్యే అవుతానని చెప్పి 1978లో గెలిచి చూపించాను" అని తెలిపారు. నిరంతర శ్రమ, సంక్షోభాలను ధైర్యంగా ఎదుర్కోవడం వల్లే తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, చిన్న వయసులోనే మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగానని వివరించారు. రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. "రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారు కాకపోతే చెడు ఫలితాలు వస్తాయి. అమలు చేసేవారు మంచివారైతే చెడు రాజ్యాంగమైనా మంచి ఫలితాలను ఇస్తుంది" అని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## రిజర్వేషన్‌తో జాక్‌పాట్..
## తెలంగాణలో ఒకే కుటుంబానికి సర్పంచ్, రెండు వార్డు పదవులు!

స్థానిక సంస్థల ఎన్నికలు ఓ నిరుపేద కుటుంబానికి ఊహించని అదృష్టాన్ని తెచ్చిపెట్టాయి. రిజర్వేషన్ల పుణ్యమా అని ఒకే కుటుంబానికి సర్పంచ్‌తో పాటు రెండు వార్డు మెంబర్ల పదవులు దక్కనున్న ఆసక్తికర ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ పరిణామం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. బషీరాబాద్ మండలం మతన్‌గౌడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని ఈసారి ఎస్టీ అభ్యర్థికి రిజర్వ్ చేశారు. అయితే, 494 మంది ఓటర్లు ఉన్న ఆ గ్రామంలో ఎరుకల భీమప్ప కుటుంబం మాత్రమే ఏకైక ఎస్టీ కుటుంబం. దీంతో సర్పంచ్ పదవి భీమప్ప కుటుంబానికే దక్కడం ఖాయమైంది. గ్రామంలో చీపుర్లు, బుట్టలు అల్లుకుంటూ భార్య వెంకటమ్మతో కలిసి భీమప్ప జీవనం సాగిస్తున్నారు. కేవలం సర్పంచ్ పదవే కాకుండా, ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళకు రిజర్వ్ చేసిన రెండు వార్డు స్థానాలు కూడా వీరి కుటుంబానికే దక్కనున్నాయి. భీమప్పకు ఇద్దరు కుమారులు ఎల్లప్ప, మహేశ్, కోడళ్లు సప్న, సుజాత ఉన్నారు. కుమారులు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గ్రామంలో వేరే ఎస్టీ కుటుంబం లేకపోవడంతో ఈ మూడు పదవులు ఏకగ్రీవంగా భీమప్ప కుటుంబానికే దక్కనున్నాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా మార్చేస్తాయని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఊహించని విధంగా వచ్చిన ఈ రాజకీయ అవకాశం వారి జీవితంలో కొత్త వెలుగులు నింపబోతోంది.

## 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి,
## 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ ఈరోజు వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు. అలాంటి వరంగల్ జిల్లాలో కేసీఆర్ అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని తెలిపారు. వరంగల్‌కు మళ్లీ టెక్స్‌టైల్ హబ్ గుర్తింపు తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను విక్రయించి, రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎంగా చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమను తరలించడానికి ఫార్మా సిటీని తమ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

## కొనసాగుతున్న మావోయిస్టుల
## లొంగుబాటు పర్వం.. మరో 41 మంది సరెండర్

: ఇటీవల జరుగుతున్న తీవ్ర పరిణామాల నేపథ్యంలో భారీగా మావోయిస్టులు లొంగిపోతున్న సంగతి తెలిసిందే. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో బుధవారం మరో 41 మంది మావోయిస్టులు భద్రతా బలగాల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో పిఎల్‌జిఏ బెటాలియన్ నెం.1, కంపెనీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, మిలీషియా ప్లాటూన్ కమాండర్లు, డెప్యూటీ కమాండర్, జనతానా సర్కార్ సభ్యులు ఉన్నారు. సరెండర్ అయిన మావోయిస్టు నేతల్లో పాండ్రు హప్కా (మోహన్), బండి హప్కా, లకు? కోర్సా, బాద్రు పునేమ్, సుక్రామ్ హెమ్లా, మంజుల హెమ్లా, మంగలి మాడ్వి (శాంతి), జైరామ్ కడియామ్, పాండో మాడ్కామ్ (చంద్ని) వంటి ప్రముఖ మావోయిస్టులు ఉండటం గమనార్హం. వీరిపై ప్రతి ఒక్కరిపై రూ.8 లక్షల చొప్పున రివార్డు ఉండగా, మొత్తం 32 మందిపై రూ.1.19 కోట్ల రివార్డు ఉన్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ఈ 41 మందిలో 39 మంది సౌత్ సబ్-జోనల్ బ్యూరోకు చెందినవారు కాగా.., దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణా స్టేట్ కమిటీ, ధమతరి-గరియాబంద్-నారాయణపూర్ డివిజన్‌లకు సంబంధించినవారని పోలీసులు వెల్లడించారు. ఈ ఏడాది బీజాపూర్ జిల్లాలో ఇప్పటివరకు 790 మంది మావోయిస్టులు లొంగిపోయగా, గత 23 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 2,200 మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలి, జనజీవన స్రవంతిలో కలిసారని అధికారులు వివరించారు.

# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

మొదటి పేజీ తరువాయి

బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి.

స్పీకర్ ఎన్నిక.. సభా గౌరవంపై హామీ

ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్




అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు.అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు.

# హైదరాబాద్ దేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్..

మొదటి పేజీ తరువాయి

ఎయిరోస్పేస్ రంగంలో ముఖ్యంగా వాటి నిర్వహణ, మరమ్మత్తులు, ఓవర్‌హాల్ వంటి సదుపాయాలతో పాటు పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాఫ్రన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. "తెలంగాణపై ఎంతో నమ్మకంతో సాఫ్రన్ గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు మా అభినందనలు. ఈ సెంటర్ ఏర్పాటు ఎయిరోస్పెస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంర్‌ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన పరిణామం. ఈ యంఆర్‌వో భారత వైమానిక దళం, నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుంది. సాఫ్రన్ దాదాపు 1300 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుంది. పెట్టుబడులను ఆహ్వానించడం, పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను



అవలంభిస్తోంది. తెలంగాణ అమలు చేస్తోన్న ఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిల్లో ఒకటిగా నిలిచింది. ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎయిరోస్పేస్ పార్కులు, ఎస్ఈజెడ్‌లు ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించాయి.ఎయిరోస్పేస్ రంగంలో గతేడాది ఎగుమతులు రెట్టింపయ్యాయి. గడిచిన 9 నెలల కాలంలో ఎగుమతులు 30 వేల కోట్లకు పైగా చేరుకుని, మొదటిసారి ఫార్మా ఎగుమతులను అధిగమించడం గమనార్హం. ఎయిరోస్పేస్ రంగంలో తెలంగాణ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అవార్డును పొందింది. రాష్ట్రంలో నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. నైపుణ్యతను మెరుగుపరచడానికి టాటా టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 100 ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దాం. ప్రపంచ దేశాల్లోనే అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలన్న సంకల్పంతో హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నాం. భారత లక్ష్యాలను చేరుకోవడంలో భాగస్వామిగా ఉండాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.." అని ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, సాఫ్రన్ గ్రూప్ ఛైర్మన్ శ్రీ రాస్ మెకలెన్స్ గారు, సీఈఓ, డైరెక్టర్ శ్రీ ఒలివర్ అండ్రీస్ గారు, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో శ్రీ స్టీఫెన్ క్యూయెల్ గారు, జీఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జీఎం రావు గారితో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిసెంబరు 6 నుంచి అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన...
## అప్పుడు గూగుల్ తెచ్చారు... ఈసారి ఏంటి?

మొదటి పేజీ తరువాయి

ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల విశాఖ పట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి ఏకంగా రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించడంలో మంత్రి లోకేశ్ కీలక పాత్ర పోషించారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మరిన్ని అంతర్జాతీయ కంపెనీలను ఏపీ వైపు చూసేలా చేసేందుకు ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. గత పర్యటనలో సాధించిన గూగుల్ పెట్టుబడి (రూ.1.25 లక్షల కోట్లు) రాష్ట్ర పారిశ్రామిక వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈసారి కూడా అలాంటిదే మరో విజయం సాధిస్తారనే అంచనాలున్నాయి.

డిసెంబర్ 6 నుంచి పర్యటన షెడ్యూల్ ఇదే...

ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. తొలిరోజు డల్లాస్‌లో 'తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. డల్లాస్ సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో సుమారు 8 వేల మంది ప్రవాసాంధ్రులతో ఒక భారీ సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని వివిధ నగరాలతో పాటు కెనడా నుంచి కూడా పలువురు హాజరవుతారని అంచనా. ఈ సమావేశానికి ఎన్నారై టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అనంతరం డిసెంబర్ 8, 9 తేదీల్లో శాన్‌ఫ్రాన్సిస్కోలో పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో లోకేశ్ సమావేశమవుతారు.

'బ్రాండ్ ఏపీ' పునరుద్ధరణే లక్ష్యం

గత పర్యటనలో మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, యాపిల్, ఎన్విడియా వంటి 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలను వారికి వివరించారు.పారిశ్రామికవేత్తలతో సమావేశమైన ప్రతిసారీ, ఏపీలో ఉన్న వనరులను లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం, దానికి అనుసంధానంగా ఉన్న రోడ్లు, వాయు మార్గాలు, రాబోయే 18 నెలల్లో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, కొత్తగా అందుబాటులోకి రానున్న మూలపేట, కాకినాడ గేట్‌వే, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల గురించి వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిపుణులను తయారు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా చేపట్టిన 'స్కిల్ సెన్సస్', అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీ వంటి అంశాలు పెట్టుబడిదారులను ఆకర్షించాయి.

తిరిగి వస్తున్న కంపెనీలు... కొత్త ఆశలు

గతంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి తీసుకురావడానికి కూడా లోకేశ్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఫాక్స్‌కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరపగా, టీడీపీ హయాంలో వచ్చిన హెచ్‌సీఎల్ సంస్థ మరో 15 వేల ఉద్యోగాలిచ్చేలా విస్తరణకు సిద్ధమైంది. టీసీఎస్ కూడా త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం మీద, లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు పెట్టుబడిదారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. 2025 జనవరిలో దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు నాటికి ఈ ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తాయని పారిశ్రామిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుత అమెరికా పర్యటన ద్వారా ఏపీకి మరో భారీ శుభవార్త అందుతుందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

మొదటి పేజీ తరువాయి



తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణ పల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.గత 18 నెలల కాలంలో రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిపడ్డారు. అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## సీఎం పీఠంపై పట్టువీడని డీకే శివకుమార్..
## రంగంలోకి రాహుల్ గాంధీ

: కర్ణాటక రాష్ట్రంలో సీఎం పదవి మార్పు పై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తే తాను సీఎంగా కొనసాగుతానని, నాయకత్వ మార్పుపై తుది నిర్ణయం హైకమాండ్‌దేనని ఆయన తెలిపారు. కానీ మరోపక్క డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆయన తరఫున ఎమ్మెల్యేలు మాత్రం ఇందుకు అంగీకరించడం లేదు. దీంతో కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు పై గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠ ఇప్పుడు కాంగ్రెస్ హైకమాండ్ వద్ద మరింతగా కేంద్రీకృతమైంది. ఈ సుదీర్ఘ రాజకీయ పంచాయతీపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన కర్ణాటకకు చెందిన పలువురు మంత్రులు, సీనియర్ నేతలతో విస్తృత చర్చలు జరిపారు.అయితే, ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోవాలనే విషయంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏ మాత్రం పట్టు విడవక పోవడం, అధిష్టానానికి పెద్ద సవాలుగా మారింది. ఈ కీలక పరిణామాల మధ్య ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఢిల్లీ చేరుకున్నారు. నిన్న మొత్తం కాంగ్రెస్ హైకమాండ్ కర్ణాటక అంశంపైనే లోతుగా చర్చలు జరిపింది. ముఖ్యమంత్రి మార్పు- అధికార పంపిణీకి సం బంధించి ఒక తుది నిర్ణయానికి రావడానికి కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో, త్వరలోనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లను ఢిల్లీకి పిలిపించి నేరుగా చర్చలు జరిపే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కర్ణాటక రాజకీయ సంక్షోభానికి మరో రెండు మూడు రోజుల్లో తెర పడుతుందని, అంతర్గత చర్చల ద్వారా ఒక పరిష్కారం లభిస్తుందని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

## యూపీఎస్సీకి 100 ఏళ్లు...
## ఢిల్లీలో ఘనంగా ప్రారంభమైన శతవార్షికోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ప్రారం భోత్సవంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కీలక సదస్సులో యూపీఎస్సీ ప్రస్తుత ఛైర్మన్, సభ్యులతో పాటు అన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులు, మాజీ ఉన్న తాధికారులు, నిపుణులు పాల్గొంటున్నారు. ఈ వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయ కుండా, దేశవ్యాప్తంగా నియామక ప్రక్రియలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ముఖ్యంగా, పబ్లిక్ సర్వీస్ కమిషన్లను సామాన్యులకు మరింత చేరువ చేసేలా సరళమైన, పారదర్శకమైన, జవాబుదారీతనం గల విధానాలను రూపొందించడంపై ఈ సమావేశాల్లో లోతుగా చర్చిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పరీక్షా విధానాల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఆధునిక సాంకేతిక సవాళ్లపైనా ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తున్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలను నియామక ప్రక్రియలో ఎలా వినియోగించుకోవాలి, ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలనే విషయాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. సుపరిపాలన, నైతిక విలువలతో కూడిన సర్వీసుల లక్ష్యంగా ఈ సదస్సు ముందుకు సాగుతోంది.

## శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..
## అధికారులకు సున్నిత హెచ్చరిక



కోనసీమ కొబ్బరి రైతులు ఎదుర్కొ ంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, వారి గొంతుకనవుతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈరోజు కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆయన, శంకర గుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కేశనపల్లి కొబ్బరి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఓపికగా విన్నారు. కేవలం రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసేందుకు తాను రాలేదని, సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పవన్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత కోనసీమ వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ల సమస్యపై పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారుల తీరును పవన్ కల్యాణ్ సున్నితంగా తప్పుబట్టారు. డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. రైతుల సమస్యలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

# అనాధలతో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**యర్రగొండపాలెం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక సాన్ జో సేవాలాయ మానసిక వికలాంగుల అనాధ శరణాలయంలో గురువారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు అల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య అధ్యక్షత వహించగా అల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. డాక్టర్ విజయభాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశమిచ్చారు. యేసుక్రీస్తు అందరికీ అందుబాటులో ఉండాలని అందరూ ఆయనను దర్శించుకుని ఆయన పూజించాలని పేద ధనిక అనే తేడా లేకుండా అందరూ ఆయనను చూసే అవకాశం ఉండాలని దీనుడిగా ఆయన పశువుల పాకలో జన్మించాడన్నారు. యేసుక్రీస్తు జననం సర్వలోకమునకు సంతోషభరితమని, యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయం, ఆచరణీయమని అన్నారు. పేదలను అనాధలను దిక్కులేని వారిని ఆదరించాలని యేసుక్రీస్తు ఉద్బోధించారని ఆల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ ద్వారా తాము ఇటువంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ తినిపించారు. కొత్తపల్లి కిషోర్, సైదాల కుమారుడు ఐజాక్ పాల్ మొదటి పుట్టినరోజు సందర్భంగా అనాధలైన మానసిక వికలాంగులకు మధ్యాహ్నం భోజన సదుపాయము కల్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు పాలంకయ్య, కోటేశ్వరరావు, వెంకటనారాయణ, సోమ్లీబాయి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ మండపానికి భూమి పూజ చేసిన బండారు శ్రీనివాస్





**ఆలమూరు, నవంబర్ 27(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం సంధిపూడి గ్రామంలో నిర్మించనున్న కల్యాణ మండపానికి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ గురువారం భూమి పూజ చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆకాక్షించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, చింతలూరు సొసైటీ అధ్యక్షులు నల్ల వెంకన్న, సర్పంచ్ లు తోట భవానీ వెంకటేశ్వర్లు, సంగిత సుభాష్, ఎంపీటీసీ తోలేటి సంతోషి, నల్లా వెంకన్న, సలాది రామకృష్ణ, తమ్మన భాస్కరరావు, గారపాటి త్రిమూర్తులు,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,చల్ల బాబి, దాసరి వీర పండు, కట్టా రాజు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు

కోటనందూరు మండల బూత్ కమిటీల పరిశీలకులుగా కొత్తకొండ బాబు





**కాకినాడ జిల్లా తుని ,జగ్గంపేట ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ జగ్గంపేట గ్రామానికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు ను తుని నియోజకవర్గంలోని కోటనందూరు మండలం బూత్ కమిటీల అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం బాధ్యతలు అప్పగించింది. అందులో భాగంగా గురువారం తేటగుంటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్యను మర్యాదపూర్వక కలిసి కోటనందూరు బూత్ కమిటీల పై చర్చించుకున్నారు. అనంతరం కోటనందూరు మండలం వెళ్లి అక్కడ మండల నాయకులు అందర్నీ కలిసి బూత్ కమిటీలు బలోపేతానికి బూత్ వ్యవస్థ పటిష్టతకు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల తో కార్యాచరణ రూపొందించామని ఈ మండలం నుంచి ప్రజల మద్దతు కేవలం ఎన్నికలకే కాకుండా శాశ్వతమైన క్షేత్ర స్థాయి శక్తిగా బూత్ వ్యవస్థను పటిష్టంగా నిర్మించడం ద్వారా బూత్ కమిటీలు బోలోపేతమైన ప్రచారాన్ని అందిస్తాయని ప్రతి కార్యకర్తను నాయకుడిని ఇందులో భాగస్వామ్యం చేయాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి వెలగా వెంకటకృష్ణారావు, కోటనందూరు మండల టిడిపి అధ్యక్షులు పోతల సూరిబాబు, కోటనందూరు మాజీ ఎంపీపీ, తలుపులమ్మ తల్లి దేవస్థానం, కోటనందూరు క్లస్టర్ ఇంచార్జి గాడి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి సామీడి కృష్ణార్జున రావు, మాజీ చైర్మన్ అల్లిపూడి కి చెందిన బుల్లిబాబు, మాజీ ఎంపీటీసీ శ్రీను, చిరంజీవి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో 148 కోట్ల రూపాయలతో వెంకటేశ్వర స్వామి దేవస్థానం రెండవ ప్రాకార నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

పాల్గొన్న టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిటిడి పాలక మండలి సభ్యులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట, అమరావతి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలం వెంకటపాలెం సమీపంలో టీటీడీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఆలయానికి రెండో ప్రాకారం 148 కోట్ల రూపాయలతో నిర్మించాలని టీటీడీ నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ పనులకు శంకుస్థాపన గురువారం ఉదయం 10.55 నుంచి 11.30 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి చైర్మన్ బి ఆర్ నాయుడు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిటిడి బోర్డు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుమల ఆలయం మాదిరిగానే అమరావతిలోనూ రెండో ప్రాకారం నిర్మించడం జరుగుతుందని పడమర, ఉత్తరం, దక్షిణం దిక్కుల్లో ఐదు అంతస్తులతో గాలి గోపురాలు చేయడం జరుగుతుందని టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. తూర్పు వైపున ఏడు అంతస్తులతో మహా రాజగోపురం నిర్మిస్తున్నామని ఆలయం లోపల, మహా రాజగోపురానికి ఎదురుగా ఆంజనేయ స్వామి ఆలయం, ఉత్సవ మండపం, కోనేరు వంటివి కూడా రానున్నాయి అని అన్నారు. ఈ నిర్మాణాలతో ఆలయ వైభవం మరింత పెరుగుతుందని అమరావతి ప్రాంత ప్రజలకు, అమరావతి నిర్మాణానికి సహకరించిన రైతులకు ఆ స్వామివారి కృపాకటాక్షాలు వారికి ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభకు శబరిమల,తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందచేసిన అడపా జగదీష్



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 27):** ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షుడు అడపా జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అడపా జగదీష్ ఇటీవల అయ్యప్ప స్వామి మాలధారణ వేసి 41 రోజుల దీక్ష ముగించుకుని శబరిమల తీర్దయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి ప్రసాదాన్ని,తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సత్యప్రభకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షుడు అడపా జగదీష్ అందజేశారు. ఈ సందర్భంగా అడపా జగదీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని అయ్యప్ప స్వామివారిని,తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దీవించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# గోకవరంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కదిలిన సమాజం

'బాల్య వివాహ ముక్త భారత్" కార్యక్రమంలో క్యాండిల్ లైట్ ర్యాలీ, ప్రతిజ్ఞలు




**గోకవరం, నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో “బాల్య వివాహ ముక్త భారత్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా నవంబర్ 27, 2024 నుండి ప్రారంభమైన ఈ ఉద్యమం బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే మహత్తర సంకల్పంతో ముందుకు సాగుతోంది. బాల్య వివాహ నిరోధ చట్టం %-% 2006 ప్రకారం బాల్య వివాహాలు కేవలం ఒక సామాజిక దురాచారమే కాకుండా తీవ్రమైన నేరమని నిర్వాహకులు స్పష్టం చేశారు. బాల్య వివాహాలు బాలికల విద్యకు, ఆరోగ్యానికి, భద్రతకు, మానసిక అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే భార్యాభర్తల బంధనానికి నెట్టివేయడం వల్ల వారి కలలు, ఆశయాలు అణచివేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పుణ్యకార్యంలో భాగంగా గోకవరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈరోజు క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. “బాల్య వివాహం జరగడానికి చేసే ప్రతి ప్రయత్నాన్ని తక్షణమే పంచాయతీ అధికారులు, ప్రభుత్వ శాఖలకు తెలియజేస్తాం. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరం బాధ్యతగా నిలబడతాం” అంటూ ప్రజలతో సంకల్పం చేయించారు. ఇదే కార్యక్రమంలో భాగంగా 27 నవంబర్ 2025 నుంచి 8 మార్చి 2026 వరకు 100 రోజుల పాటు విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. బాలల విద్య, భద్రత, ఆరోగ్యం కోసం తమ గళాన్ని నిరంతరం వినిపిస్తామని, బాల్య వివాహాలు లేని ఆంధ్రప్రదేశ్ సాధనకు పూర్తిస్థాయి మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ కే. రాజు, ఏఎన్ఎం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాల్య వివాహాల నిర్మూలనకు తమ మద్దతు ప్రకటించారు. బాలికల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఈ ఉద్యమం ప్రతి గ్రామానికీ చేరి, బాల్య వివాహాలపై సమాజం లోతైన చైతన్యాన్ని సంపాదించాల్సిన అవసరం ఉందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మిక పరిశీలన

- స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా రామారెడ్డి మండలంలోని రామారెడ్డి, పోసానిపేట్ గ్రామపంచాయతీలు మరియు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచారెడ్డి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ మరియు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడి,ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.” అని స్పష్టం చేశారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక పరిశీలనలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, సంబంధిత ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## “బీబీపేటలో అయ్యప్ప స్వాముల మాలాధారణ”..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజుల అయ్యప్ప స్వామి దీక్షకు గాను 44 మంది స్వాములు శ్రీ నంగునూరు చంద్రశేఖర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు శ్రీ మనోజ్ పాండే స్వాములకు మాలలో ధరింప.చేశారు. 5 జనవరి రోజున ఇరుముడి ధరించి శబరిమలై వెళ్తారు డిసెంబర్ నెల 10, 11, 12 తేదీలలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి, భక్తులందరూ రావాలని అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధులు కోరారు.

## వెల్మకన్నె కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా రావుల స్వప్న-రమేష్ నామినేషన్ దాఖలు...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గట్టుప్పల్ మండలం వెలమకన్నె జనరల్ మహిళ కి రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున రావుల స్వప్న రమేష్ ని పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తూ ఈరోజు మొదటి సెట్ నామినేషన్ను గట్టుప్పల్ గ్రామపంచాయతీలో ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా స్వప్న-రమేష్ మాట్లాడుతూ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

## స్థానిక సంస్థల ఎన్నికలలో యువత పాల్గొనాలి....

గ్రామాల అభివృద్ధి కోసం యువత కృషి చేయాలి....

బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నరేష్ పిలుపు...



**రామన్నపేట నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువత పాల్గొనాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్ పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సన్నద్ధమై, రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా, మహనీయులను, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికలలో యువత బరిలో నిలిచి, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలను చైతన్యవంతం చేస్తూ, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో విద్యార్థి, యువత పోరాటం వల్లనే ఉద్యమం ఉప్పెనల ఎగిసిపడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువత, విద్యార్థుల పాత్ర మరువలేనిదని అన్నారు. మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచి, చెడు వ్యసనాలకు బానిస కాకుండా, రాజకీయ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా గ్రామాల అభివృద్ధి కోసం యువత కృషి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. యువత స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో పోటీ చేసి, తమ శక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.....

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న క్యామ....




**ఇబ్రహీంపట్నం నవంబర్ 27.(అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సమత రెడ్డి నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్ హాజరై కుటుంబ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు....

## విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమవార్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించకుండా శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. పదవ తరగతి క్లాస్రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపిన కలెక్టర్ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, టీచర్లు అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వారికి నోట్బుక్స్ ను స్వయంగా విద్యార్థులకు అందించి,పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. తదుపరి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్ తమకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటి? ఎందుకు ఇష్టం? అని అడిగి, విద్యార్థులు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. ఆ సబ్జెక్ట్ గురించి విద్యార్థుల మాటల్లో వచ్చిన వివరాలను విని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అధ్యయన ఆసక్తిని అభినందించి ప్రతీ విద్యార్థికి నోట్బుక్స్ ను స్వయంగా అందజేశారు. మెనూ ప్రకారం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని, ఫలితాలు మెరుగుపడేల కృషి చేయాలని తెలిపారు. తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , తహసిల్దార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో 10వ తరగతి పరీక్షల్లో కొత్త విధానం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో ఈసారి పదో తరగతి పరీక్షలను కొత్త విధానంలో నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. వచ్చే ఏడాది మార్చి 18 నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు ప్రారంభంకానుండగా, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి పరీక్షకు కనీసం ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్ ఇవ్వాలని ప్రతిపాదిస్తోంది. ఈ నేపథ్యంలో అధికారులు రెండు%-%మూడు రకాల షెడ్యూళ్లను రూపొందిస్తూ ఉన్నందున అధికారిక తేదీల ప్రకటన ఆలస్యమైంది. వరుస పరీక్షలు ఉండటం వల్ల ప్రతిభావంతుల సహా చాలా మంది విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారని, సిద్ధం చేసుకునేందుకు సమయం కొరతగా మారుతోందని పేర్కొంటున్నారు. ఈ కారణంగా సీబీఎస్ఈ తరహాలో పరీక్షల మధ్య విరామం ఇచ్చే విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. సీబీఎస్ఈ పరీక్షల్లో రెండు నుంచి ఏడు రోజుల గ్యాప్ ఉన్నట్లే, తెలంగాణ టెన్త్ పరీక్షలకు కూడా కనీస విరామం ఇవ్వడం ద్వారా విద్యార్థులు మెరుగ్గా సిద్ధం అయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. అధికారిక టెన్త్ పరీక్షల షెడ్యూల్ను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది.

## మద్యం, డబ్బు, బిర్యానీలు, నా నుంచి ఆశించకండి.లిఆకాష్ నాయక్

ఏఐఎస్ఎఫ్ యువ నేత ఆకాష్ నాయక్ స్పష్టం



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జిల్లేడు చౌదర్గూడా మండలంలోని చింతకుంట తండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏఐఎస్ఎఫ్ యువ నేత ఆకాష్ నాయక్ ముందుకు వచ్చారు. ప్రజాసేవను లక్ష్యంగా పెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.ఎన్నికల ప్రచార ప్రక్రియలో ప్రజలతో మాట్లాడిన ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ఈ ఎన్నికల్లో మద్యం, డబ్బు, బిర్యానీలు, ఇతర సౌకర్యాలు నా ద్వారా ఎవ్వరూ ఆశించవద్దు. నేను కొనుగోలు ఓట్లకు వ్యతిరేకం. మీ సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కోసం నిజాయితీతో పని చేయడం నా ధ్యేయం అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 100% రాజీలేని పోరాటం చేస్తాను. చెడు వ్యసనాలకు బానిసలు చేసే రాజకీయాలు నాకు దూరం. అభివృద్ధి చేసేదే నాయకుడు, ప్రజల పక్షాన నిలబడేదే నాయకుడు. అలాంటి నాయకుని ఎన్నుకునే బాధ్యత ఓటర్లదే అని అన్నారు.ఆకాష్ నాయక్ తన ప్రచారంలో యువత, మహిళలు, రైతులతో భేటీ అవుతూ గ్రామ స్థాయి సమస్యలను తెలుసుకుంటూ నడుస్తున్నారు.ప్రజలకు చేరువ అవుతూ అభివృద్ధి పట్ల తన దృక్పథాన్ని తెలియజేస్తున్నారు.అలాగే ప్రజలను విజ్ఞప్తి చేస్తూ...మీ ఓటును అమ్ముకోవద్దు. ఓటు అంటే బాధ్యత. మీ ఓటును అమ్మితే భవిష్యత్తు అంధకారంలోకి నెట్టినట్టే. సమాజం పట్ల అవగాహన, అభ్యుదయ భావాలు ఉన్న నాయకులను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

## దోమకొండ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పున్న లక్ష్మణ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ అభ్యర్థిగా గురువారం పున్న లక్ష్మణ్ (ముదిరాజ్) నామినేషన్ దాఖలు చేశారు.పున్న లక్ష్మణ్ స్థానిక పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని తన సామాజిక వర్గంతో పాటు గ్రామస్తుల మద్దతుతో పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ సమీపం కు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. మొదటగా ఒక నామినేషన్ దాఖలు చేయగా శుక్రవారం రోజు మరో రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. దోమకొండ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన దోమకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై దోమకొండను మోడల్ గ్రామపంచాయతీగా మార్చి అభివృద్ధిలో ముందు ఉంచడమే లక్ష్యంగా సర్పంచ్ ఎన్నికల్లో భారీ లోకి దిగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సహకారం అందిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. దోమకొండ జిల్లాలోనే మోడల్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తన సందేశాన్ని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో తన మద్దతు దారులతోపాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 28-11-2025

# గ్రామాల్లో భూ సమస్యలకు ప్రభుత్వ పథకాలకు

**ఇతరత్రా సమస్యలకు పరిష్కారమే స్వామిత్వ పథకం.. ఎంపీడీవో రాజకుమార్**

**త్రిపురాంతకం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని రాజుపాలెం గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన స్వామిత్వ గ్రామసభ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ ( స్వామిత్వ - సర్వే ఆఫ్ విలేజ్ అండ్ మ్యాపింగ్ విత్తు ఇంప్రో విసెడ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ ) గ్రామ సభ ముఖ్య ఉద్దేశం: సర్వే చేసిన వివరాలను (కొలతలు, పేర్లు, హద్దులు, విస్తీర్ణం) ప్రజలకు తెలియజేయడం, వాటిని సరి చూసుకోవడం.

స్వామిత్వ సర్వే: డ్రోన్ ద్వారా సర్వే చేసి, పొజిషన్ మ్యాప్‌లు (పి పి ఎం ఎస్) మరియు డేటా తయారు చేయడం జరిగింది. ఇందులో ఒక ఇంచు కూడా పొరపాటు లేకుండా ఖాళీ స్థలాలు, ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు అన్నీ రికార్డు చేశారు.

రికార్డు ధృవీకరణ: మీ కొలతలు, పేర్లు, ఇతర వివరాలు సరైనవి అయితే అనెక్షర్-2 లో సంతకం చేయాలి. కొలతల్లో తేడాలు



లేదా అభ్యంతరాలు ఉంటే అనెక్షర్-3 లో సంతకం చేయాలి.

అభ్యంతరాల పరిష్కారం: అభ్యంతరాలు తెలిపిన వారి ఇంటికి మళ్లీ వెళ్లి కొలతలు వేయడం, మార్పులు ఉంటే చేయడం జరుగుతుంది.

ప్రాపర్టీ కార్డులు (పి పి ఎం ఎస్): సరి చేసిన డేటా ఆధారంగా డిసెంబర్ మొదటి వారంలో ప్రాపర్టీ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రాపర్టీ కార్డుల ప్రయోజనం: ఈ కార్డులు మీ ఆస్తిపై హక్కు కల్పిస్తాయి. అలాగే, బ్యాంకుల ద్వారా రుణాలు (లోన్లు) తీసుకునేందుకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తాయి.

డేటా లాకింగ్: అన్ని వివరాలు సరిచేసి, అందరూ అంగీకరించిన తర్వాత ఈ ఫైల్‌ను కమిషనర్ కార్యాలయానికి పంపించి లాక్ చేస్తారు. ఆ తర్వాత మార్పులు చేయాలంటే జాయింట్ కలెక్టర్ లాగిన్ ద్వారానే సాధ్యమవుతుంది.

ఉపాధి హామీ (ఎంజి.ఎన్.ఆర్ ఈ.జీఏ): వేతనదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేసుకోవాలి. లేకపోతే వారికి వేతనం అందదు, సోక్‌పిట్‌లు, హౌసింగ్ వంటి లబ్ధి కూడా అందే అవకాశం ఉండదు.

పన్నుల చెల్లింపు: ఇంటి పన్నును (ట్యాక్స్) చేతికి ఇవ్వకుండా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయలపల్లి కృపావతి. సెక్రటరీ కందుల వెంకటేశ్వర రెడ్డి. ఎంపీటీసీ చల్లా ఎల్లారెడ్డి సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరిలో 18 మంది డిప్యూటీ ఎంపీడీవోలు నియామకం

**రాజమహేంద్రవరం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లాలో 18 మంది డిప్యూటీ ఎంపీడీవోలను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో తీసుకొస్తున్న సంస్కరణలో భాగంగా సచివాలయ పరిపాలనకు సంబంధించి కొత్తగా డిప్యూటీ ఎంపీడీవో (జివిఎస్‌డబ్ల్యూఎస్)లను నియమించారు. గ్రామపంచాయతీలో ఎలాంటి కేసులు లేని సీనియర్ గ్రేడ్-1 కార్యదర్శులను, మండల పరిషత్ లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ లకు పదోన్నతి ఇచ్చి డిప్యూటీ ఎంపిడివోలుగా అవకాశం ఇచ్చారు. ఈ 18 మందిలో 12 మంది ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న వారు కాగా మరో ఆరుగురు పశ్చిమగోదావరి జిల్లాకు చెందినవారు.జోన్ 2 పరిధిలో ఉన్న ఈ పద్దెనిమిది మందిని తూర్పుగోదావరి జిల్లాకు కేటాయిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు.దీంతో వారికి జిల్లా కలెక్టర్ మండలాలలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మండల వారీగా డిప్యూటీ ఎంపీడీవోలు వీరే

1.గోపాలపురయఆర్ వి సత్యనారాయణ
2.రంగంపేటుఎం శ్రీనివాస్
3.నిడదవోలు టి.గోపాలకృష్ణ
4.తాళ్లపూడి కేఎస్‌వివి వీరన్న
5. నల్లజర్లు-కెవివి రాంబాబు
6.కడియయి- ఎస్ శ్యాంప్రసాద్
7. కొవ్వూరుఎం ముత్యం
8.గోకవరం.. వి శ్రీరామ్మూర్తి
9.రాజనగరం.. సిహెచ్ దేవదాసు
10.అనపర్తి.. సిహెచ్ శ్రీ శాస్త్రి
11.సీతానగరయమల్లిడి వెంకటరెడ్డి
12.బిక్కవోలువై. మునేశ్వరరావు
13.కోరుకొండ.. గుణ్ణం ప్రసాదరావు
14.దేవరపల్లి.. కాయల వి. సత్యనారాయణ
15.రాజమహేంద్రవరం రూరల్.. దాసరి సూర్యనారాయణ
16.చాగల్లు... పుల్లేటికుర్తి అచ్యుత రామకృష్ణ
17.పెరవలి కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి
18.ఉంద్రాజవరయ తాళ్లూరి శేనియామకం



# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 47,49 వార్డులలో రచ్చబండ



**-కూటమి ప్రభుత్వం వచ్చాక నా మీద పది కేసులు పెట్టారు**

**బి క్వారీ సెంటర్ లో అసలు అభివృద్ధి చేశారా?**

**-ప్రజల తరుపున పోరాటం చేస్తూనే వుంటాం, మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిరసన ఉద్యమం ఆగదు**

**బినగరాన్ని సర్వనాశం చేస్తున్న స్థానిక శాసన సభ్యుడు, కూటమి ప్రభుత్వం**

**-47,49 వ వార్డుల రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్**





**రాజమహేంద్రవరం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్. తొలుత డాక్టర్ అంబేద్కర్ మరియు డాక్టర్ వై యస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు పార్టీ నేతలతో నివాళులు అర్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అసలు ఎంతో ముఖ్యమైన క్వారీ సెంటర్ అభివృద్ధి శూన్యం, ఎంత అభివృద్ధి చేసాము ఎంతో ప్రాముఖ్యత ఉన్న దేవాలయ కమిటీ లకు ఛైర్మన్ గా సభ్యులు గా పేకాట క్లబ్బులు నిర్వహించే వారిని ఎంచుకోవడం సిగ్గుచేటు... నగరంలో అంతా మద్యం, జూదం, సెటిల్మెంట్లు వ్యవస్థను నిర్వీర్యం చేసే కార్యక్రమం చేస్తున్న స్థానిక శాసన సభ్యుడు ఇది రాజమండ్రి నగరానికి శాపం లా తయారయ్యాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు ఏమి చేశారు సూపర్ సిక్స్ అన్నారు సున్నా, అభివృద్ధి శూన్యం, ఉచిత గ్యాస్ లేదు, అసలు ఏమి లేదు. ఇవాళ పులివెందులలో జగనన్న మాటలలో ప్రజలకు ఏమి చేస్తారో, ఆయన మాట అంటే అది జరిగినట్టే బుల్లెట్ దిగినట్టే వుంటాది... మద్యం ఆడియో విషయాలు, నిరంతర మద్యం అమ్మకాలు, భూ మాఫియా, ఇలా అంతా అరాచక పాలనే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటి మోసాలపై 47,49 వ వార్డులకు రచ్చబండ కార్యక్రమం స్థానిక క్వారీ సెంటర్, డాక్టర్ అంబేద్కర్ పార్లమెంట్ భవన్, డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగ మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 47,49 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా ఇంచార్జిలు బర్రె కొండబాబు, చోడిశెట్టి సత్యవాణి, తిరగాటి దుర్గ, గారా చంటి కలసి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజలకు ఎన్నో కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి అధికారం లోకి వచ్చిన వెంటనే అసలు రంగు బయట పడింది భరత్ అన్నారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్మేద్దం అనుకుంటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది, ప్రజల ఆరోగ్య విషయంలో పిల్లల చదువు విషయంలో అసలు జగనన్న పార్టీ తగ్గేది లేదు అని భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల నిర్మాణంలో భూములను కోల్పోయిన రైతులకు ఇచ్చిన హామీనీ నెరవేర్చండి

**బాలారం లో భూములు కోల్పోయిన గిరిజనేతర రైతులు తహసీల్దార్ కి వినతి.**

**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం బాలారం లో నిర్మించిన ‘ ఏకలవ్య’ పాఠశాల నిర్మాణం కోసం తమ వద్ద నుంచి భూములు సేకరించిన వాటిలో మిగిలిన 6ఎకరాలను తిరిగి నష్టపోయిన 12 మంది రైతులకు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలంటూ బాలారం నకు చెందిన ఆయా రైతులు తహసీల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏకలవ్య పాఠశాల నిర్మాణంలో భూములు కోల్పోయిన 12 మంది రైతులు తమ గోడు స్వయంగా వినిపించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బాలారం లో ప్రభుత్వం ‘ ఏకలవ్య పాఠశాల ‘ నిర్మించే క్రమంలో ఆ ప్రాంతంలో గత 45 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటూ జీవించే గిరిజనేతర రైతుల కు చెందిన సుమారు 25ఎకరాలను అప్పటిలో సేకరించిన సంగతి తెలిసిందే.ఈ పాఠశాల నిర్మాణం కు అవసరమైన దాదాపు 18ఎకరాల భూములు పోనూ మిగిలిన భూములను పూర్తిగా నష్టపోయిన ఆయా 12 మంది రైతులకు పంపిణీ చేస్తామని అప్పటి జిల్లా కలెక్టర్ మరియూ ఆర్డీవో, తహసీల్దార్ వంటి అధికార్లు తమకు హామీ ఇచ్చినట్టు ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆయా పాఠశాల నిర్మాణం అనంతరం ఇక్కడ భూములు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ఒక్కొక్క ఇంటికి ఒక ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ప్రత్యేకంగా హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఇటీవల బాలారం లో ఏకలవ్య పాఠశాల ప్రారంభం అయినా తమకు ఏ ఒక్కరికీ ఉపాధి కల్పించలేదని, తమకు పంపిణీ చేస్తామన్న మిగులు 6ఎకరాల భూములను నేటికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రస్తుత తహసీల్దార్



తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని, ఆయా నష్టపోయిన రైతులందరికి మిగులు భూములను పంపిణీ చేయాలని ఈ వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## నాతవరం జడ్పీహెచ్ స్కూల్లో జనసేన ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాగపూర్ మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి రాజాన వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కర్క సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుండి సహకరిస్తుందని పేర్కొన్నారు గత ఏడాది స్టడీ మెటీరియల్ పొందిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఈసారి కూడా అందించిన స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మెరుగైన రిజల్ట్స్ సాధించాలని సూచించారు గ్రామీణ విద్యార్థిని విద్యార్థులకు సరైన మార్గదర్శకం అవసరమైన వనరులు అందితే వారు కూడా ఉన్నత స్థాయికి చేరగలరని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో అల్లాడ సురేష్ నాతవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ అన్నం రమణ ఎర్రంశెట్టి పాపారావు తెలుగుదేశం పార్టీ మాజీ మండల యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లావ వర్రె నరసింహం అశ్విన్ కుమార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సూర్యలంకలో జాలర్ల ఇళ్ళు తొలగిస్తే ఉద్యమం చేపడతాం

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగయ్య**



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** సూర్యలంకలో జాలర్ల ఇళ్ళు తొలగిస్తే ఉద్యమం చేపడతాం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగయ్య కె. శరత్ తెలిపారు సూర్యలంక సముద్రానికి అత్యంత దగ్గర్లో కడలిని నమ్ముకుని జీవనం సాగించే మత్స్యకారుల నివాసాలు ఉంటున్న మత్స్యకారుల ఇళ్లను తొలగించాలంటూ ఇచ్చిన నోటీసులోని వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగయ్య డిమాండ్ చేశారు గురువారం పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు ఎన్నో ఏళ్లుగా చేపల వేట సాగిస్తూ పొట్ట పోసుకొని జీవనం సాగిస్తూ ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న సుమారు 35 కుటుంబాలకు చెందిన ఇళ్లను ఒక్కసారిగా తొలగించమని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు ఏ రోజుకా రోజు కూలి పని చేపల వేట చేసుకొని పూట కడుపునే మత్స్యకారులపై ప్రజా ప్రతినిధులు అధికారులు ఇళ్ళు ఖాళీ చేయాలని ఒత్తిడి తేవటం సరైన పద్ధతి కాదన్నారు సూర్యలంక అభివృద్ధి పేరుతో వీరిని అక్కడినుండి తొలగించే అంశాన్ని పునరాలోచించాలన్నారు వీరి నివాస ప్రాంతాలు సూర్యలంక అభివృద్ధికి ఆటంకం కాదన్నారు వీరేశ వీరు నివసించే పూరిగుడిసెలు ఒక పక్కనే ఉన్నాయన్నారు. అదే ప్రాంతంలో నివాసం ఉండి జీవనం సాగించే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు నిరుపేదల ఇళ్ళు తొలగించాలని చూస్తే సిపిఎం పార్టీ ప్రజా సంఘాలతో కలిసి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామన్నారుఇళ్లను సందర్శించిన వారిలో పార్టీ నాయకులు కృష్ణ మోహన్ కె. శరత్ పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం, సోమవారం పేట్ గ్రామ పంచాయితీ పరిధి లోని నెమలి గుట్ట తాండాలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో వరి స్వీకరణ విధానం, తూకాల యంత్రాలు, నిల్వ సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలు, బిల్లుల జారీ , లోడింగ్ వంటి అంశాలను సమీక్షించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను కలెక్టర్ నేరుగా తెలుసుకొని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరి కొనుగోలు కేంద్రాల పనితీరుపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తనిఖీలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎమ్ శ్రీకాంత్, తహసిల్దార్ సరళ, ఎంపీడీవో శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం జడ్పీహెచ్ స్కూల్లో జనసేన ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూర్య చంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభివృద్ధికి జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుండి సహకరిస్తుందని పేర్కొన్నారు గత స్టడీ మెటీరియల్ పొందిన విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఈసారి కూడా అందించిన స్టడీ మెటీరియల్ ని సద్వినియోగం చేసుకొని మెరిగైన రిజల్ట్స్ సాధించాలని సూచించారు గ్రామీణ విద్యార్థిని విద్యార్థులు సరియైన మార్గదర్శకం అవసరమైయిన వనరులు అందించే వారు కూడా ఉన్నత స్థాయి కి చేరగలరని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో జనసేన అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి సురేష్ నాతవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ ఇ నం రమణ ఎర్రంశెట్టి పాపారావు తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం మాజీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లోవ వర్రె నరసింహ అశ్విన్ కుమార్ రమణ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో ఎం కొత్తూరులో నేడే ప్రజా దర్బార్




**రౌతులపూడి,(అఖండభూమి న్యూస్ నవంబర్ 27):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎం కొత్తూరులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రజాదర్బార్ నిర్వహించినున్నట్లు రౌతులపూడి మండల టిడిపి తమరాల సత్యనారాయణ,రాజా వత్సవాయ బుచ్చి సీతయ్యమ్మ దేవి రాణి బహద్దర్ (కత్తిపూడి) సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, యువ నాయకుడు లెక్కల రాము మీడియాకు తెలిపారు.ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు వారు తెలిపారు.అలాగే ఎం కొత్తూరు నుండి దారపల్లి వరకు కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో 2.5 కిలోమీటర్ల వరకు నిర్మించే నూతన రహదారికి ఎమ్మెల్యే సత్యప్రభ,ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఎమ్మెల్యే,ఎంపీలకు సమస్యలు తెలపాలన్నారు.ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## ముద్రగడ గిరిబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాడు మండల వైసీపీ నాయకులు



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 27):** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడిలో ఆయన నివాసంలో ప్రత్తిపాడు మండల వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ముద్రగడ గిరిబాబుని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని,ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,జడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి,వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్,ఎంపీటీసీలు దాడిశెట్టి చక్రధర్,పిల్లా చిన్నా,తట్టవర్తి రామన్నదొర, ఉమ్మిడి తాతీలు,అమరాది కాశీ,మొల్లి వీరబాబు,సీంద్రిపు భాస్కరరావు,పినిశెట్టి ప్రకాష్,మేడసాని సింహాద్రి,జువ్వల సుజాత బాబులు,నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు,గొల్లపల్లి దొరబాబు, దాడిశెట్టి నూకాపతి,రామిశెట్టి దొరబాబు,సారిపల్లి గంగరాజు ఉన్నారు.ఈ సందర్భంగా వారు ముద్రగడ గిరిబాబుతో తాజా రాజకీయ పరిస్థితులపై పలు విషయాలు చర్చించారు.

## వై పాలెం యన్ జీ ఓఎస్ కాలనీకీ కొత్త సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్




**యర్రగొండపాలెం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని యన్ జీ ఓఎస్ కాలనీలో గురువారం కొత్త సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మరియు మండల వైసీపీ నాయకులు యన్ జీ ఓఎస్ కాలనీవాసులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురారి పల్లె సర్పంచ్ ఏకుల. ముసలారెడ్డి, ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్, ఎర్రం. వెంకటేశ్వర్ రెడ్డి విజయభాస్కర్, మండల కన్వీనర్ ఎస్ ఎమ్ డి సయ్యద్ జబీబుల్లా, సర్పంచ్ అరుణబాయి, పబ్బి శెట్టి. వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, సింగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో**





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో గత ఐదేళ్లుగా స్టడీ మెటీరియల్ను పంపిణీ చేస్తున్నట్లు గత ఏడాది ఇచ్చిన స్టడీ మెటీరియల్ ద్వారా కొంతమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యా శిఖరాలకు వెళ్లడం జరిగిందని మరికొంతమంది విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు చదువుకునే పిల్లలకు జనసేన పార్టీ తరఫున పూర్తి సహకారం అందించడం జరుగుతుందని వారు తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ యొక్క స్టడీ మెటీరియల్ ని సద్వినియోగం చేసుకొని మంచి సత్ఫలితాలు పొందాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడ సురేష్ ఇ నం రమణ ఎర్రంశెట్టి పాపారావు తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం మాజీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లోవ వర్రే నర్సింహం అశ్విన్ కుమార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పిట్టలవాని పాలెం డిప్యూటీ ఎంపీడీవో గా బండ్లమూడి సుజాత



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 27(అఖండ భూమి న్యూస్) :** పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న బండ్ల మూడి సుజాత డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొంది పిట్టలవాని పాలెం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమెకు పలువురు నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు( అఖండభూమి న్యూస్ నవంబర్ 27):** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మండలంలో ఉత్తరకంచి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోటి సంతకాల కార్యక్రమాన్ని పూర్తి చేసి కోటి సంతకాల పత్రాలను ముద్రగడ గిరిబాబుకు అందజేశారు. గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రజలు మహిళలు విద్యార్థులు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం అభినందనీయమన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని గిరిబాబు డిమాండ్ చేశారు. చంద్రబాబు ఏనాడు కూడా రాష్ట్రానికి ఒక మెడికల్ కాలేజీని కూడా తీసుకు రాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, మండల కన్వీనర్ రామిశెట్టి నాని, గొల్లపల్లి దొరబాబు,బొడ్డు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## హనుమపురం సర్పంచ్ గా సిపిఎం అభ్యర్థి లక్ష్మీని గెలిపించండి....

గ్రామ సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలి....

ప్రజలను కోరిన సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహ....



**భువనగిరి నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామ సర్పంచ్ గా సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దయ్యాల లక్ష్మికి గ్రామ ప్రజలు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ కోరారు. గురువారం నాడు హనుమపురం సిపిఎం గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లక్ష్మి గతంలో గ్రామ ఎంపీటీసీగా గ్రామాన్ని అన్య రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషిచేస్తూ, కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆదర్శవంతమైన ఎంపిటిసి సభ్యురాలుగా పనిచేసి, ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడి రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, మహిళలు, వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహించి, ప్రజల పక్షాన పని చేస్తుందని తెలిపారు. ఆ పోరాటాలలో, ఉద్యమాలలో లక్ష్మీ ముందుండి పనిచేస్తుందని అన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం, గ్రామంపై సమగ్రమైన అవగాహన ఉన్న నాయకురాలు, ప్రజల పక్షాన నిరంతరం పనిచేసే దయ్యాల లక్ష్మిని గ్రామ సర్పంచిగా గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. లక్ష్మీ గెలుపు ద్వారా గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ, శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, నాయకులు రాగాల రాజేశ్వర్, బండి శ్రీను, దయ్యాల మల్లేశం, తెల్లూరి మాణిక్యం, తోటకూరి గణేష్, కుసుమ మధు, తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడి మౌలిక వసతుల సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న పిల్లలు...!!!





**గట్టుప్పల్ మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ రూలర్ వెల్మకన్య గ్రామంలో ప్రతిరోజు అంగని వాడి చేరాలి అంటే చదువుకునే సంకల్పం ఉండి పోతూ కూడా అక్కడికి వెళ్లిన తర్వాత. విషపురుగులకు తిరిగే స్థలం అయినది వాగుకు ఆనుకొని ఉన్న కంప చెట్ల చూస్తూ చదువుకునే పరిస్థితి అంగన్వాడి కేంద్రం. ఆ ప్రాంగణంలో ప్రైమరీ స్కూలు ఉండి చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మౌలిక వసతులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు స్కూల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం దాతలు స్కూల్ అంగన్వాడి మీద దయ తలిచి స్కూల్ కి ఆనుకొని ఉన్న విషపురుగుల నుండి మమ్మల్ని విముక్తి చేయగలరని మా స్కూల్ ఆవరణంలో ప్రహరీ గోడ కంప చెట్లను తొలగించాలని వాగు వెనుక. ఇలాంటి విషయనాగులకు తావు లేకుండా చేయాలని.. అంగన్వాడి టీచర్ సంతోష మేడం. అదేవిధంగా గ్రామ యువకులు కోరుతున్నారు...సహాయం చేసే ఫౌండేషన్ కానీ దాతలు కానీ వెళ్మమ కన్య అంగన్వాడి ప్రైమరీ స్కూల్ కి విష నాగులు విముక్తి చేయగలరని ప్రార్థిస్తున్నాం...

## ఇండ్ల మధ్యలో ఉన్న వైన్ షాపును ఊరి చివరకు మార్చాలి: కమిషనర్ మల్లేశం కు వినతి పత్రం...!!!

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను పట్టించుకోని వైన్ షాపు నిర్వాహకులు



**చండూరు మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇండ్ల మధ్యలో ఉన్న వైన్ షాపులను ఊరి చివరకు మార్చాలని చండూరు మున్సిపాలిటీ కమిషనర్ మల్లేశం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రెండో వార్డులోని బస్టాండుకు సమీపంలో ఉన్న వైన్స్ వలన చుట్టుపక్కల కాలనీవాసులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. అలాగే ఇక్కడ స్కూల్ ఉండటం వలన స్కూల్ పిల్లలకు రావడానికి పోవడానికి ఇబ్బంది జరుగుతున్నది. సాయంత్రం స్కూల్ విడిచిపెట్టగానే ఆ వైన్స్ పక్కన త్రాగిన వాళ్ళు పిల్లలని చూడకుండా మహిళలను చూడకుండా మల విసర్జన చేయుచున్నారు. అంతేకాకుండా స్కూల్ వ్యాన్లు, స్కూల్ పిల్లలు నడుచుకుంటూ... వెళ్లే మార్గంలో తాగిన వ్యక్తులు ప్రవర్తన చూసి పిల్లలు భయపడడమే కాకుండా భయాందోళనకు గురవుతున్నారు. తాగిన వ్యక్తులు బైకులు అడ్డగోలుగా నడపడం వలన ఆ దారి గుండా నడిచే స్కూలు పిల్లలకు ఏ సమయంలో ఏం జరుగుతుందో... అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తాగిన మైకంలో పిల్లలను అసభ్యంగా చూడడం జరుగుతున్నది. కావున ఇట్టి విషయాన్ని గమనించుకొని మున్సిపల్ కమిషనర్ తక్షణమే ఈ వైన్ షాపును ఊరు చివరన వైన్సును వేయాలని కాలనీవాసుల మహిళల యొక్క అభిప్రాయం. ఈ వైన్ షాపును ఊరు చివరన వేయనిచో కాలనీవాసులు అందరూ కలిసి రోడ్డుమీద ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏ కాలపు ఆంజనేయులు పగిళ్ల పవన్ పగిళ్ల ప్రశాంత్ నాగిళ్ల నరేష్ బోడ సాయి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు...

## బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన : కాసాల జనార్దన్ రెడ్డి...!!!



**చండూరు మండలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** బీజేపీ నల్గొండ జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి కాసాల చరణ్య మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వం లో పని చేయుటకు ఎమ్మెల్యే సూచన మేరకు చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారము కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది...ఈ కార్యక్రమం లో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కట్టెకోల రామేశ్వర్ రావు పాల్గొన్నారు...

## రాజేష్ మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

శనివారం నాడు సూర్యపేట జిల్లా కేంద్రంలో జరిగే సంతాప సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి....

ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు చంద్రస్వామి పిలుపు....



**ఆలేరు నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన దళితుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం నాడు రాజేష్ సంతాప సభకు సూర్యపేట, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజేష్ మరణానికి ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై నరేష్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. నరేష్ అనే వ్యక్తి రాజేష్కు చిన్ననాటి నుండి స్నేహితుడు అని గుర్తు చేశారు. లక్ష రూపాయలను రాజేష్ ఖాతాలో వేసి, తిరిగి పంపమని కోరగా గంటలోపే వాటిని నరేష్ ఖాతాలోకి పంపించడం జరిగిందని తెలిపారు. 2022 సంవత్సరంలో జరిగిన ఈ ఘటన అని గుర్తు చేశారు. ఆ డబ్బులు ఎక్కడివి, ఏంటి అనే విషయాలు రాజేష్కు తెలియని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి చెందిన కేసు విషయంలో ఈనెల 8న చౌదరి అనే వ్యక్తి ద్వారా పోలీసులకు ఫిర్యాదు అందిందని చెప్పారు. కానీ చిలుకూరు పోలీసులు నాలుగవ తేదీనే రాజేష్ను పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. పదో తేదీ వరకు పోలీస్ స్టేషన్ లోనే తల్లికి, కుటుంబ సభ్యులకు చూడకుండా బంధించడం జరిగిందని ఆరోపించారు. ఫిర్యాదు అందక ముందే నాలుగవ తేదీనే రాజేష్ ను పోలీసులు ఎందుకు అదుపులో తీసుకున్నారు చెప్పాలని డిమాండ్ చేశారు. అదుపులో తీసుకున్న 24 గంటల్లో కోర్టులో హాజరు పరచకుండా, ఐదు రోజులపాటు చిలుకూరు, కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎందుకు వచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారుడు చేసిన ఫిర్యాదును బట్టి పెట్టిన కేసులో రాజేష్ ఏ 4 లో ఉన్నాడని అన్నారు. ఏ1, ఎ2, ఏ3 లను వదిలి ఏ 4 అయినా రాజేష్ ను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని బట్టి చూస్తే మొత్తం సంఘటనకు పూర్తి బాధ్యుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి అని ఆరోపించారు. రాజేష్ ను చట్ట విరుద్ధంగా అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురిచేసి, రాజేష్ మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ డి.ఎస్.పి రెడ్డి కావడం, ఎమ్మెల్యే రెడ్డి కావడం, చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి కూడా రెడ్డి కావడం వల్లనే ఈ కేసును నీరు గారు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చిలుకూరు ఎస్సైని కాపాడే ప్రయత్నం చేయడం కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంఘటన ద్వారా స్పష్టం అవుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్లో చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, సిబ్బంది రాజేష్ ను చిత్రహింసలకు గురి చేయడం వలన మరణించాడు అనేది స్పష్టంగా అర్థం అవుతుందని చెప్పారు. ఎస్సైని కాపాడడం కోసం ఎమ్మెల్యే, డి.ఎస్.పి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే దళిత సామాజిక వర్గానికి చెందిన సూర్యాపేట డిఎస్పీని రాజీ కోసం మధ్యవర్తిగా పంపిస్తున్నారని ఆరోపించారు. రాజేష్ మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేస్ తో సంబంధం ఉన్న పోలీసు సిబ్బందిని సైతం చట్టపరంగా శిక్షించాలని కోరారు. నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితులకు రక్షణగా నిలిచేందుకు శనివారం నాడు సూర్యపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సంతాప సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

# బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా మహాసభలు విజయవంతం



నూతన జిల్లా కమిటీ ఎన్నిక..

బీడీ యజమానుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం

కొనసాగుతుంది జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా మహాసభ గురువారం పట్టణంలో జరిగింది లిఈ మహాసభకు అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరయ్యారులిబీడి యూనియన్ జిల్లా నాయకులు సత్యం అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లాలోని బీడీ కార్మికులు ప్యాకర్స్ బట్టివాలా చాటన్ కార్మికులు టికెదారులు హాజరయ్యారు. లి31 మంది తో జిల్లా కమిటీ వేయడం జరిగింది. బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి గా కర్నూలు సత్యం , కోశాధికారిగా కుమ్మరి శ్రీహరి, ఉపాధ్యక్షులుగా రాణి, పురుషోత్తం, మహాదేవ్ సునీత, సహాయ కార్యదర్శులుగా మంజుల, రాజశ్రీ, లక్ష్మి, శంకర్ , చక్రపాణి, సునీత, నర్సింలు, ప్రచార కార్యదర్శిగా బాల్నర్సు లతో పాటు 17మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ. బీడీ కార్మికులను కంపెనీ యజమానులు అనేక రకాల దోపిడీ పద్ధతులలో దోపిడీ చేస్తూ కార్మికుల కష్టార్జితాన్ని లాగేసుకుంటున్నారని అన్నారు. యజమానుల దోపిడీకి టేకేదారులు సహకారం ఇవ్వకూడదని అన్నారు. అన్ని బీడీ కంపెనీలు కూడా ఆకు మంచిది ఇవ్వకుండా ముక్కిపోయిన ఆకు బూజు పట్టిన ఆకు చెదలు తిన్న ఆకు , కరాబాకు ఇచ్చి మంచి బీడీలు కావాలని కార్మికులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులు ఆపాలని లేదా మంచి ఆకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని బీడీ కంపెనీలు వాళ్ల ఉత్పత్తులు కురుకురేలు స్వీట్లు లాంటివి కచ్చితంగా కార్మికులు బలవంతంగా అంటగడుతూ మార్కెట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఈ పద్ధతిని కూడా ఆపాలని కోరారు. కార్మికులను దోపిడీ చేస్తున్న అలాగే సరైన పని ఇవ్వకుండా ఎనిమిది రోజులు 12 రోజులు మాత్రమే పని ఇస్తున్న కంపెనీ లేవవుతుందో వాళ్లకు 26 రోజులు కనీస పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమ దోపిడీ పది రూపాయల పేరుతో 9 రూపాయల పేరుతో వారానికి మూడు గంటలే అనే పేరుతో ఈ నెలకి 8 రోజుల పని పేరుతో జరుగుతుందని ఈ పద్ధతులు మార్చుకోకపోతే కంపెనీ యజమానులకు కార్మిక పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలోతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు

**సూర్యాపేట, నవంబర్ 27,(అఖండ బూమి న్యూస్):** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటి గడ్డ, అనేక సామాజిక, ప్రజా ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమైన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నవంబర్ 28,29,30 తేదీలలో జరుగుతున్నాయి. ఈ మహాసభల విజయవంతం కోసం ఆహ్వాన సంఘం గత నెల రోజులుగా 12 కమిటీలుగా ఏర్పడి మహాసభల విజయవంతం కోసం ఎంతోకృషి చేస్తున్నారు. ఈ మహాసభల సందర్భంగా సూర్యాపేట పట్టణంలో ముఖ్య వీధులలో గోడ రాతలు విస్తృతంగా వ్రాశారు. ప్రధాన కూడలలో కల్లు గీత కార్మిక సంఘం జెండాలు, ఫ్లెక్సీలు, తాటి, ఈత కొమ్మలతో అలంకరించారు.

### విస్తృతంగా జీపుజాత ప్రచారం

నవంబర్ 28న సూర్యాపేట లో జరిగే కల్లుగీత కార్మికుల మహా ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లావ్యాప్తంగా నవంబర్22 నుండి257 గ్రామాలు,23 మండలాలు,5 మున్సిపల్ కేంద్రాల్లో జీబు జాత ద్వారా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారం సందర్భంగా అనేక గ్రామాలలో మహాసభల ప్రాధాన్యతను వివరిస్తూ జిల్లా,మండల, గ్రామ నాయకత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించి, బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని కల్లుగీత కార్మికులకు పిలుపునిచ్చారు. వివిధ గ్రామాలలో కల్లుగీత కుటుంబాల కలిసి మహాసభల ప్రాధాన్యత వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటికొక మనిషి, ఊరికి ఒక బండి, సూర్యాపేటకు తరలిరండి అంటూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. దీంతో కల్లుగీత కార్మికులు ఉత్సాహంతో ఉరకలేస్తూ బహిరంగ సభకు తరలిరానున్నారు.

### గీతన్న రణభేరి పాటల సిడి ఆవిష్కరణ....

తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన గీతన్న రణభేరి పాటల సిడిని గురువారం ఆహ్వాన సంఘం నాయకులు ఆవిష్కరించారు.


### నేడు బహిరంగ సభ, మహా ప్రదర్శన

కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (అమరవీరుల ప్రాంగణం) లో వేల మంది కల్లుగీత కార్మికులతో భారీ బహిరంగ సభ జరుగుతుంది. బహిరంగ సభ కు ముందుకుడకుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి మహా ప్రదర్శన మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతుంది. ఈ ప్రదర్శనలో అగ్రభాగంలో రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా నాలుగు పెద్ద కల్లుగీత కార్మిక సంఘం జండాలతో ప్రదర్శన అగ్రభాగంలో నడుస్తారు. వారు తర్వాత డప్పు, కోలాట బృందం ఉంటుంది. వారి వెనుకలో మోకు, ముస్తాదులు ధరించి వెయ్యిమంది కలిగిన కార్మికులు, మరొక వెయ్యి మంది మహిళలు కల్లుకుండలతో ప్రదర్శన అగ్రభాగంలో పాల్గొననున్నారు. ఈ ప్రదర్శనలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ అగ్రభాగంలో ఉంటారు.

నవంబర్ 29, 30 తేదీలలో (రెండు రోజులపాటు ) మిర్యాలగూడ రోడ్డు లోని అంతటి విజయ్ ఫంక్షన్ (వర్ధిల్లి బుచ్చి రాములు నగర్) లో రెండు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది కల్లుగీత కార్మికోద్యమ ప్రతినిధులు, పరిశీలకులు, ఆహ్వానితులు హాజరవుతున్నట్లు ఆహ్వాన సంఘం నాయకులు తెలియజేశారు. మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత కార్మిక సంఘం నిర్వహించిన పోరాటాల కు సంబంధించిన నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టనున్నారు. ఈ నివేదికపై 31 జిల్లాలు చర్చించి చర్చలలో పాల్గొననున్నారు. ఈ మహా సభకు రాష్ట్రంలోని వివిధ వృత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొని సౌహార్ద సందేశం ఇవ్వనున్నారు. కల్లుగీత కార్మికులకు సంబంధించిన సమస్యలపై ఈ మహాసభలలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. చివరి రోజు నవంబర్ 30న నూతన కమిటీ ఎన్నికతో రాష్ట్ర మహాసభ ముగియనుంది. 1957లో అమరులు బొమ్మగాని ధర్మ బిక్షం, ఎస్సార్ దాట్ల నాయకత్వంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గార్లలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ జరిగింది. ఆ మహాసభలో సంఘం ఏర్పడింది. అమరులు తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్ధిల్లి బుచ్చి రాములు, పెరుమాండ్ల జగన్నాథం, బోల్ల గాని పుల్లయ్య లాంటి అనేకమంది నిస్వార్థంగా ఈ సంఘంలో పనిచేశారు. వేలం పాటల



విధానం రద్దుచేసి సొసైటీలు ఏర్పాటు చేయాలని, మహి పూజ్ విధానం రద్దు చేయాలని, చెట్టుపై హక్కు మాకే ఉండాలని, భూస్వాముల ఆగడాలు అరికట్టాలని, వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించాము. నాటి నుండి నేటి వరకు గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి సంగం కృషి చేస్తూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మొదటి మహాసభ వరంగల్ లో, రెండవ మహాసభ మహబూబాబాద్ లో, మూడవ మహాసభ యాదాద్రి భువనగిరిలో జరుపుకున్నాము. సంఘం పోరాటం ఫలితంగా వృత్తి పింఛన్, ఎక్స్రేషియా పెంపు, సభ్యత్వం, గుర్తింపు కార్డులు, వృత్తి పన్ను రద్దు, నీరా పాలసీ, సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా వంటి తదితర డిమాండ్లను పోరాడి సాధించుకున్నాము. వృత్తి ఆధునీకరణ, సంక్షేమానికి బడ్జెట్ లాంటివి సాధించుకోవాల్సి ఉంది. బహుళ జాతి కంపెనీల లిక్కర్ మరియు శీతల పానీయాల ఉత్పత్తుల ధాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయాయి. ఫలితంగా వృత్తిలో ఉపాధి దొరకక బతుకుజరు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు వలస బాట పడుతున్నారు. మరో పక్క వృత్తిలో ప్రమాదాలు జరిగి వేలాదిమంది వికలాంగులు అవుతున్నారు. అనేకమంది అనేకమంది చనిపోతున్నారు. దీని మూలంగా క్రమంగా వృత్తి చేసే కార్మికులు తగ్గుతున్నారు. కొత్తతరం ఈ వృత్తిపై ఆసక్తి కనబరచడం లేదు. ప్రభుత్వం ఆసరా పింఛన్లు, ఎక్స్ గ్రేషియా తో సరిపెట్టకుండా వృత్తిలో ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. చెట్ల పెంపకానికి భూమి ఇవ్వడం, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించడం, వృత్తిని ఆధునికరించడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి.



## మీడియా సంస్థలపై నిషేధం విధించి, దేశం విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించలేదు

రష్యా అధ్యక్షులు పుతిన్...

**మాస్కో నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** రష్యా ప్రభుత్వం ఏ మీడియా సంస్థలను నిషేదించలేదని ఆ దేశ అధ్యక్షులు వ్లాదిమర్ పుతీన్ స్పష్టం చేశారు. తమ దేశం విడిచి వెళ్ళమని ఎవరిని ఆజ్ఞాపించలేదని అన్నారు. తమ ప్రభుత్వం కేవలం ఒకే ఒక చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. ఎవరైనా సరే ఎలాంటి ఆధారాలు లేకుండా వాస్తవానికి విరుద్ధంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే, అది నిజమని నిరూపించుకోవడానికి వారికి ఒక నెల సమయం ఇస్తామని చెప్పారు. ఒకవేళ నిరూపించలేక పోతే 15 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. అయితే ఈ చట్టం వచ్చిందో లేదో, బి బి సి డాయిచేవెల్, ఆల్ జజీరా, సిఎన్ఎన్, వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ లాంటి అంతర్జాతీయ జర్నలిస్టులంతా రష్యా నుండి సర్దుకుని పరారయ్యారని స్పష్టం చేశారు. ఈ విషయం ద్వారా అర్థం అయింది ఏమిటంటే వ్లాదిమిరు పుతిన్ వారిని దేశం విడిచి వెళ్ళమని చెప్పకపోయినా వాళ్లు ఎందుకు భయపడిపోయారు అనేదే కోట్లాది ప్రశ్న. ఈ మీడియా సంస్థలన్నీ రష్యాన్ను వదిలి వెళ్లాయి అంటే అర్థం చేసుకోవచ్చు, అల్లు చూపించేది నిజం కాదు, కేవలం అబద్ధాలు, అసత్యపు ప్రచారాలు మాత్రమేనని. ఒకవేళ వాళ్ళు చూపించే వర్తంలో నిజం ఉండి ఉంటే తమ జర్నలిజం మీద నమ్మకం ఉంటే, రష్యాలోనే ధైర్యంగా ఉండేవారు కదా అని ఆ దేశ ప్రతినిధి ప్రశ్నించారు. నిజంగా భారత దేశంలో కూడా ఇలాంటి చట్టం రావడం చాలా అవసరం అని పలువురు అభిప్రాయపడుతున్నారు....

# ఎవరిది అరాచకం, కిరాతకం, ఎవరిది సత్యం, మరెవరిది మరెవరిది అసత్యం

**ఆలేరు నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** ఒకడు పార్టీలు మార్చి, తలకాయలు మార్చి, డబ్బు సంచులు పంచి, దొంగ నోట్లు గుద్దించి, పదో సారి ముఖ్యమంత్రి అయితే అది పవిత్రమైన ప్రజాస్వామ్యమని మనకు తెలుసా. కోటి, రెండు కోట్లు కాదు, వేలకోట్ల రూపాయలను బ్యాంకుల్ని నిలువున ముంచిన ముహుల్ చౌక్సీ, నీరవ్ మోది, కింగ్ ఫిషర్ విజయ్ మాల్యాలు దేశం విడిచి పారిపోవడానికి దారి ఇచ్చిన వాళ్లు ప్రజాస్వామ్య పరిరక్షకులని మనకు ఎరుకేనా. ఆవు మాంసం తిన్నాడనో, దాచుకున్నాడు అక్లక్ అనే పెద్దాయనని దారుణంగా కొట్టి చంపిన వాళ్ళు, ఉత్తరప్రదేశ్ లోని హత్రస్ లో దళిత బాలికను ఘోరంగా అత్యాచారం చేసి, హత మార్చిన వాళ్లు దర్జాగా రోడ్లమీద తిరగడమే ప్రజాస్వామ్య స్వేచ్ఛ, విలువల పరిరక్షణ అంటారని అర్థం అవుతుందా. బీమా కోరిగావ్ అనే పనికిమాలిన దొంగ కేసులో గౌతమ్ నవ్ లఖా, రోనా విల్సన్, అరుణ్ పరేలియా, షోమాసేన్, సుధీర్ దేవ్లే, హనీ బాబు, మహేష్ రౌత్ లను అరెస్టు చేసి జిల్లాలో బంధించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో కనుక్కునే ప్రయత్నం ఎప్పుడైనా చేశారా. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం అనే బరితెగింపు ఎత్తుగడలతో ఉమర్ ఖాలీద్ నీ, సాజిల్ ఇమామ్ ని చీకటి జైల్లలో కుక్కి, ఈ దేశ భద్రతను కాపాడుతున్నామని కృయల్ జోకు మిమ్మల్ని గాయపరిచిందా ఏనాడైనా. చీకుచింతలేని సుఖవంతమైన జీవితాన్ని కాదనుకొని దిక్కుమాలిన ఆదివాసులకు పెద్దదిక్కుగా నిలబడి పోరాడుతున్న ఉన్నత విద్యావంతురాలు, న్యాయవాది సుధా భరద్వాజ్ ను అరెస్టు చేసి జైల్లో పెట్టడం ప్రజాస్వామ్యమా, వెర్రి తలలు వేస్తున్న టెర్రరిజమా మనమే ఆలోచించాలి. 80 ఏళ్ల వయసు దాటిన వృద్ధాప్యంలో వనికే చేతులతో మంచినీళ్లు, కాఫీ తాగలేక ఒక్క స్ట్రా ఇప్పించమని స్టాన్ స్వామి ప్రాధేయపడితే, స్ట్రా కావాలని హైకోర్టులో పిటిషన్ పెట్టుకోమన్న జైలు అధికారులు ప్రజాస్వామ్యవాదుల, కిరాతకులో మనమే ఆలోచించాలి. ఏం నేరం చేశాడని, అందర్నీ హత్య చేశాడని ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబాను అరెస్టు చేశారు. రెండు కాళ్లు లేని, వీల్ చైర్ లో తప్ప కదల్లేని ఆ కవిని, రచయితను, మేధావిని పదేళ్లు జైల్లో పెట్టి నరకం చూపించిన వాళ్లే ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తున్నాం అంటున్నారు, మనం వింటూనే ఉన్నాం. సామాజిక బాధ్యతతో గొప్ప రచనలు చేసి జనాధరణ



పొందిన జర్నలిస్టు గౌరీ లంకేష్ ను, విద్యావేత్త కల్బురిగిని, రచయిత గోవిందు పన్సారేని తుపాకులతో కాల్చి చంపిన వాళ్లని దేశభక్తులు అంటారని మన మట్టిబుర్రలకు తట్టిందా ఏనాడైనా. వెంటబడి తరిమి, గుడిసెలు పీకేసి, ఆదివాసులను బెదిరించడం, సోనీ సోనీ అనే మహిళను నెత్తురు కార్యాల కొట్టి హింసించి, అటవీ సంపదను కాదని గుండాలకు దానధర్మం చేయడానికి పూలదారులు పరుస్తున్న పాలకులను చూస్తే ఆనందంతో మీ కళ్ళు చెమర్చకపోతే మనుషులేనా మీరసలు. దేశ రాజధాని న్యూఢిల్లీలో వేలాది రైతులకు నరకం చూపించి, వలస కార్మికుల ప్రాణాలు గాలికి వదిలేసి, గాంధీజీని హత్య చేసిన వాడికి శిలా విగ్రహం పెట్టి, పూలమాలలు వేసి, ఒంగి దండాలు పెట్టిన వారే మన రక్షకులు అనే జ్ఞానం లేకపోతే, మన దేశభక్తి దేనికి, తగలబెట్టుకోవడానికి అని ఆలోచించాలి. ఒక చిన్న, చిల్లర జూబ్లీహిల్స్ 3 ఎన్నిక కోసం వందల కోట్ల రూపాయలు వరదలై పారి, మద్యం కాల్వలై ప్రవహించి, వేల పట్టు చీరల పంపకం లేకుండా సాగిపోయిందంటే అది మన సంపన్న ప్రజాస్వామ్యం వెదజల్లిన సంపంగి సువాసనలని గుర్తించలేని అరసి కులం మనది. వేలకోట్ల రూపాయలకు ఆయు పట్టు అయినా భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కుంభస్థల మీద కూర్చోవడానికి అమిత్ షా కొడుకే అర్హుడు అవుతాడని మనకి తెలిస్తే, లక్షల కోట్ల రూపాయల వెలుగులు తిరుమల, తిరుపతి దేవస్థానం అధిపతిగా చంద్రబాబు నాయుడు తాబేదర్ బిఆర్ నాయుడు అవుతాడని కామన్సెన్స్ తప్ప కాలజ్ఞానం చదవక్కరలేదు. ఎన్టీ రామారావు కొడుకు, అక్కినేని నాగేశ్వరరావు కొడుకు, కొత్త అబ్బాయి, చిరంజీవి కుమారుడు, తమ్ముడు, అల్లు అరవింద్ కొడుకు, కృష్ణంరాజు బంధువు వీరే ఎందుకు తెలుగు సినిమా అగ్ర హీరోలు అవుతారో తెలుసుకోవడానికి మనందరం తొందరగా కారు మార్క్స్ క్యాపిటల్ చదువుకోనక్కర్లేదు, ఇది కోట్లకు పడగలెత్తిన కళాత్మకమైన కల్చరల్ టెర్రరిజం అని తెలుసుకుంటే చాలు. మరి ఇంతమంది దయాలువులు, కరుణాకర్త రసప్లావితులైన డ్రాకులాలు ముందు వెనక, మన చుట్టూ ఈ సమాజం నిండా ఉండగా ఒక్క మాడ్వి హిడ్మానే రాక్షసుడు, టెర్రరిస్టు, ద్రోహి ఎలా అవుతాడు అనేది మనం ఆలోచించాల్సిన అంశం. గోండు భాషలో గలగల మాట్లాడి, జనానికి పాఠాలు చెప్పగల హిడ్మా భార్య రాజే తుపాకులతో కాల్చి చంపదగ్గ పరమొద్దు మార్కులు ఎలా అవుతారో ఆలోచించాలి. నా అడవులు, నా కొండలు పచ్చగా ఉండాలని నా పేదవాళ్లు, నా ఆదివాసిలు క్షేమంగా, సుఖంగా ఉండాలని ఆశించినవాడు, వాళ్ల మొనగాల కోసం ఆయుధం పట్టినవాడు ఎన్ని లక్షల సైన్యం, బాంబులు, గద్ద విమానాలు ఉన్న ఒక పెద్ద దేశాన్ని ఎలా భయపెట్టగలిగాడో తెలుసుకోవడం మన కర్తవ్యం. మాడ్వీ హిడ్మా ధర్మాగ్రహంతో ఊగిపోయిన హిడ్మా అనే గుండె ధైర్యం కలిగిన ఒక యువకుడు సువిశాలమైన, సకల శక్తివంతమైన భారతదేశాన్ని కుప్పట్లో పెట్టుకున్న పాలకవర్గాన్ని గడగడలాడించాడంటే, తలవంచని అతని తిరుగుబాటులో దాచేస్తే తాగని సత్యం ఉన్నట్లు మనం ఎప్పుడైనా తెలుసుకున్నామా. పొరుగు దేశాలతో యుద్ధానికి కాలుదువ్వే అన్యాయుధ సంపన్నమైన కేంద్ర ప్రభుత్వం, గిరిజననం కోసం ప్రాణాలకు తెగించిన ఒక యువతున్ని చూసి ఉచ్చ పోసుకుందంటే అతని ఆశయం జ్వాజ్వల్యమానమై వెలుగుతున్నట్లు ప్రపంచానికి అగుపిస్తుంటే, ఈ దేశంలో ఉండి, పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో ఇబ్బంది పడుతున్న మనకు ఎందుకు అగుపిస్తలేదో ఆలోచించాలి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి....

# పల్లె పండుగ 2.0 గోకులం షెడ్డు ను భూమి పూజ చేసిన పుల్లల చెరువు మండలం టిడిపి నాయకులు



ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ చేకూరివో సుబ్బారావు


పుల్లలచెరువు మండలం అధ్యక్షుడు కోట్ల గోవిందు ఆధ్వర్యంలో భూమి శంకుస్థాపన

**పుల్లల చెరువు నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం మళ్లపాలెం గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పల్లెపండుగా 2.0 లో భాగంగా నూతన గోకులం షెడ్డు ను



భూమి పూజ శంకుస్థాపన చేసిన తెలుగుదేశం పార్టీ పుల్లలచెరువు మండలం నాయకులు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు మాట్లాడుతూ. ఎంత పెద్ద నిర్మాణమైనా అది ఆటంకాలు లేదా విఘ్నాలు (అంతరాయాలు లేదా ఆటంకాలు) లేకుండా తలపెట్టిన పనులు పరిసమాప్తి కావడానికి నిర్ణయించిన మంచి ముహూర్తంలో పూజ చేసి పనులు ప్రారంభిస్తారు అని అన్నారు. అలాగే పుల్లల చెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవింద్ మండల ఏపీఓ పీ మోషే, వీరు మాట్లాడుతూ మన ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కింద 40 క్యాట్స్ షెడ్యూల్ మంజూరి చేయడం జరిగినది. వీటి విలువ అక్షరాల 80 లక్షలు రూపాయలు 40 క్యాట్స్ షెడ్లు మనము 15 రోజుల్లో గనక పూర్తి చేసినట్లయితే జిల్లా అధికారులు మన మండలానికి 30 క్యాట్ షెడ్యూల్ మల్ల ఇవ్వటానికి రెడీగా ఉండాలని అని అన్నారు. మనం గతంలో తీసుకున్నట్లు నెలలు నెలలు తరబడి షెడ్యూల్ వేసేలాచేస్తే మనకి అదనమైన 30 క్యాట్ షెడ్యూల్ రాకుండా పోతాయని అయినా అన్నారు దయచేసి ప్రభుత్వం ప్రకారం షెడ్యూల్ 15 రోజులలో పూర్తిచేసుకుని మన మండలానికి అదనమైన 30 క్యాట్ షెడ్యూల్ ని పొందుదాం అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షుడు పొట్ల గోవిందు ,మండల మాజీ అధ్యక్షులుశనగ నారాయణ రెడ్డి ,పయ్యావుల ప్రసాద్ రావు,రెంతపల్లి సుబ్బారెడ్డి , మెడికొండ లాష్మణ్ , పుల్లల చెరువు సొసైటీ చైర్మన్ పాటకోటి రామిరెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వరరెడ్డి , సిద్దనపాలెం సుబ్బారావు , ఎంపీటీసీ వెంగయ్య ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భక్కయ్య , అలాగే కార్యక్రమంలో అధికారులు , ఏ వో, ఏ పి వో, పీ మోషే టీ ఏ ,ఈ సీ , కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టలు రైతులకు అందుబాటులో ఉండాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార వి . ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ దృష్టికి తీసుకువెళ్లారు అంశాలపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో చీఫ్ సెక్రటరీ గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టలు విరివిగా కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు 3.15 లక్షల గోనె సంచులు ఆర్ఎస్ కె లలో సిద్ధంగా ఉంచామన్నారు మిల్లర్ల వద్ద లక్షల కొద్ది పట్టలు ఉన్నాయని సి ఎస్ కు చెప్పారు ధాన్యం సేకరణలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు తుపాను హెచ్చరిక నేపథ్యంలో వర్షానికి ధాన్యం తడవకముందే రైతుల నుంచి సేకరించాలని సిఎస్ విజయానంద్ చెప్పారు అధికారులంతా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు చలికాలంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వంటగది భోజనం తయారీ పరిశుభ్రంగా ఉండాలన్నారు తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని లేకుంటే ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారుమరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు

# ఘనంగా జరిగిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముద్దుల మనవడి అన్న ప్రసన్న కార్యక్రమం.

**ఆలమూరు, నవంబర్ 27(అఖండ భూమి న్యూస్):**మండల కేంద్రం ఆలమూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు స్వగృహంలో గురువారం ఆయన ముద్దుల మనవడు జస్విక్ ప్రణయ్ అన్న ప్రసన్న కార్యక్రమం వేద పండితులు ఆశీర్వాదములతో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల ఆశీస్సులతో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లా వియ్యంకులు గడుగోయల వివేకానంద స్వామి, గౌతు సుబ్రమణ్యం(నాగు), రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, టిడిపి నాయకుడు సలాది నాగేశ్వరావు, సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు), డిపి రావు, నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్యని విజయవాడలోమర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సన్మానం చేసిన,బి లక్ష్మయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



**శ్రీశైలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో, ఏవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి. ఈశ్వరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు బొకేతో ఆయనకుసన్మానం చేసిన లక్ష్మయ్య బి

# భద్రాచలం - దుమ్ముగూడెం ప్రాంతాలను బావితరాల భవిష్యత్ దృష్ట్యా తూర్పుగోదావరి జిల్లాలో కలిపే ప్రతిష్టాత్మక చర్యలు చేపట్టాలి

**తూర్పుగోదావరి జిల్లా నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న కొత్త జిల్లాలు , రెవిన్యూ డివిజన్ ల ప్రక్రియ లో భాగంగా ఆ నాటి బ్రిటిష్ కాలం నుండి తూర్పుగోదావరి జిల్లాలో అంతర్భాగమైన భద్రాచలం - దుమ్ముగూడెం ప్రాంతాలను బావితరాల భవిష్యత్ దృష్ట్యా ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లాలో కలిపే తక్షణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ కోరుతుంది ..



మేడా శ్రీనివాస్ ,
రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..
మొబైల్ : 9248777222 ..

# శ్రీశైలం శ్రీ స్వామి అమ్మవార్ల అన్నప్రసాద వితరణకు విరాళం



**శ్రీశైలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీ స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణకు అప్పర రమేష్ బాబు, కడప కు చెందిన వారు అన్నప్రసాద వితరణకు విరాళం గా,రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి వారికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం వీరికిఅందజేయబడ్డాయి.

# ఎన్డీఏ ప్రభుత్వం..భవిష్యత్తు దిశగా అడుగులు

గ్రామాల నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు సమిష్టి పయనం: జనసేన ఇంచార్జ్ వెంకప్ప

**దేవనకొండ, నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభివృద్ధి దిశగా విస్తృత కార్యాచరణ ప్రారంభమవుతున్నట్లు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. కాలం చెల్లిన నాయకత్వాన్ని పక్కనపెట్టి, భవిష్యత్తు ప్రణాళికలను గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే సమిష్టి నాయకత్వాన్ని ముందుకు తెస్తామని స్పష్టం చేశారు. వచ్చే వారం నుంచే ప్రతి మండలంలో జనసేన నాయకులు, జన సైనికులు, అలాగే ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నాయకులతో కలిసి విస్తృత స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన చేపడతామని పేర్కొన్నారు. 2019%-%24 మధ్య ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నట్లే, ఇప్పుడు ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు మరింత చురుకుగా కదులుతానని వెంకప్ప స్పష్టం చేశారు. ఎన్డీఏలో ఏవైనా లోపాలు కనిపిస్తే ప్రజలు నేరుగా సూచించాలని, అవి వెంటనే సవరించుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. కూటమి పాలనలో అందరికీ ఒకేసారి న్యాయం చేయడం కష్టమై ఉండొచ్చని, అయితే ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేయడం తమ ప్రాధాన్యత అని అన్నారు. అభివృద్ధి, పరిపాలన, ప్రజల సంక్షేమయిఇవే ఎన్డీఏ లక్ష్యాలు అని వెంకప్ప స్పష్టం చేశారు.



# 30న జిల్లా జూనియర్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

**ఆలేరు నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** నవంబర్ 30న యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంలోని జానకిపురం గ్రామంలో గల పాఠశాల క్రీడా మైదానంలో జానకిపురం గ్రామ యువత సహకారంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుల జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య చెప్పారు. గురువారం నాడు ఆలేర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 18,1, 2006 అనంతరం జన్మించిన వారై (20 సంవత్సరాల లోపు వారై) ఉండాలని చెప్పారు. క్రీడాకారులు 75 కిలోల లోపు బరువు కలిగి ఉండి, తమ ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో వెంట తీసుకొని రావాలని తెలిపారు. క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి అర్హులైన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని సూచించారు. మరిన్ని వివరాలకై ఆర్గనైజింగ్ కార్యదర్శి గోడిశాల ప్రదీప్ చరవాణి 9951475691 నెంబర్ను సంప్రదించాలని చెప్పారు....

# సర్పంచ్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలి....

ఎన్నికల అధికారుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పిలుపు....





**ఆలేరు నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్థానిక సంస్థల స్టేజి టు అధికారుల శిక్షణ శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ కోసం ప్రత్యేకంగా ఒక స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారిని నియమించడం జరుగుతుందని అన్నారు. వారు వారికి కేటాయించిన గ్రామపంచాయతీలలో ఎంపీ ఓ, సహాయక జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో మిగిలిన ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పరిశీలించడం, గ్రామపంచాయతీని సందర్శించి, పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది శిక్షణ ఇవ్వడంతో పాటు పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియను పర్యవచించాలని చెప్పారు. సర్పంచు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించే బాధ్యత స్టేజి టు అధికారులదేనని స్పష్టం చేశారు. ఉప సర్పంచ్ ఎన్నికను కూడా స్టేజ్ టు అధికారులే నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల్లో ఎక్కువగా మెజార్టీ కాకుండా అతి దగ్గరలో మెజార్టీలు ఉంటాయి కాబట్టి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి, ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి, కార్యాలయ సిబ్బంది, స్టేజి 2 అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు...




**ఆలేరు నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర గౌడ్ గురువారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘవేంద్ర గౌడ్ మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు కొనసాగుతున్నాయని తెలిపారు. నూతనంగా చేరిన వారిని పూర్వపు నాయకులు సమన్వయం చేసుకొని పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంద్రాజు వెంకటేశ్వరరాజు, జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, తమ్ముడు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దూరి ఐలయ్య, నాయకులు నరేష్, జన్నె బిక్షపతి, నరేష్, గోధుమ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా రిటర్నింగ్ అధికారులు చూడాలి

**జిల్లా కలెక్టర్**



**సూర్యాపేట, నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా రిటర్నింగ్ అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనం, మిర్యాల , ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలలో మొదటి విడత గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎస్పి కే నరసింహా తో కలిసి ఆయన పరిశీలించారు. నూతనకల్ ఎం ఆర్ సి భవనంలో నూతనకల్, వెంకేపల్లి, యెడవల్లి, చిల్ప కుంట్ల గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు నామినేషన్ సేకరించడం జరుగుతుందని అలాగే మిర్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో మిర్యాల, అల్లునూరు, లింగంపల్లి,మాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచులకు వార్డు మెంబర్లకు, ఏపూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏపూరు, ఏపూరు తండా, బొప్పారం,కాశిగూడెం, మక్త కొత్తగూడెం, రామన్నగూడెం, మిద్దనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలోకి అభ్యర్థి తో పాటు మరో ఇద్దరినీ మాత్రమే అనుమతించాలని అలాగే వాహనాలు 100 మీటర్ల దూరంలోనే ఆపేయాలని ఆదేశించారు. అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియ లో ఎలాంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని, ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామాల వారీగా స్వీకరించిన నామినేషన్ పత్రాలను వేరు వేరుగా భద్రపరచాలని సూచించారు. కలెక్టర్ వెంట డి ఎస్ పి ప్రసన్న కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ లు సునీత, మహ్మద్ హసీం, ఆర్ ఓ లు,అధికారులు తదితరులు ఉన్నారు.

# సైంటిస్ట్ గా జాతీయస్థాయి అవార్డు సాధించిన సూర్యాపేట వాసి

ఇండియా ఫార్మా 2025 అవార్డ్ కైవసం చేసుకున్న సైంటిస్ట్ రవిశేఖర్




**సూర్యాపేట, నవంబర్ 27,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట పట్టణం 44 వ వార్డుకు చెందిన ప్రముఖ సైంటిస్ట్, పారిశ్రామికవేత్త డాక్టర్ అనంతుల రవి శేఖర్ కు నేషనల్ ఇండియా ఫార్మ అవార్డు ఢిల్లీలో వరించింది. అనంతరం వారు మాట్లాడుతూ. శాస్త్రవేత్తగా నేను చేసిన అనేక ప్రయోగాత్మక సేవలు చేసినందుకు 2025న జరిగిన ఫార్మా క్వాలిటీ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఇచ్చారని తెలిపారు. ఈ అవార్డు సూర్యాపేట వాసినైనా నాకు రావడం ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలిపారు. ఈ అవార్డును చూసి నేను మరెన్నో ప్రయోగాత్మకమైన ప్రయోగాలు చేస్తానని అన్నారు. ఈ అవార్డు సి పి హెచ్ ఐ ఆర్గనైజింగ్ వారు ఇచ్చారని తెలిపారు. సూర్యాపేట వాసిగా నాకు జాతీయస్థాయి అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

# ఓ బి సి జన గణన చేపట్టాలి




**డోన్ నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్) :** ఓ బి సి జన గణన చేపట్టాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇమిడి లక్ష్మణసాయి ఆధ్వర్యంలో డోన్ మండలంలోని స్థానిక వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయం నందు ఓ బి సి జన గణన అనే అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, వైఎస్ఆర్సిపి నాయకులు డోన్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, వడ్డేర సంక్షేమ సంఘం డోన్ నాయకులు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ ఇంచార్జి గార్లపాటి మద్దిలేటి , జనార్ధన్, సి.పి.ఐ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు నేను కుమ్మరి సంఘం నాయకులు కుమ్మరి రాజు, శాలివాహన సంఘం నాయకులు ఓబులేసు, మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, ఎమ్మార్పీఎస్ నాయకులు భూమన నాగన్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు చిన్న రాయుడు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా హుస్సేనప్ప తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ దేశంలో సింహాలు, పులులు, జింకలు, పశువులు, చెట్లు, ఇలా ప్రతివాటి లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. ఎప్పటికప్పుడు వాటిని లెక్కిస్తూనే ఉన్నారు, కానీ దేశం లో ఓ బి సి ల కుల ఆధారిత జన గణన చేయక పోవటం వెనక పాలకుల కుట్ర దాగి వుంది అని,1871 నుండి ఓ బి సి లో జన గణన పట్ల పాలకులు చేస్తున్న కుట్రల గురించి ఓ బి సి లు తెలుసుకోవాలని ఆమె అన్నారు . బి ఏ ఎం సి ఈ ఎఫ్ మరియు నేషనల్ ఓ బి సి మోర్చా ల ఆధ్వర్యంలో ఓ బి సి లో కుల ఆధారిత జన గణన చేయాలని డిమాండ్ చేస్తూ,1871 నుండి ఆ తరువాత స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఓ బి సి ల కుల ఆధారిత జన గణన ఎందుకు చేపట్టలేదు కుల ఆధారిత జన గణన యొక్క అవశ్యకత మరియు దాని వలన ఓ బి సి లకు కలిగే ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరిస్తూ డిసెంబర్ నెల 14 వ తేదీన కర్నూలు నందలి జిల్లా పరిషత్ హాల్ నందు జరుగు ఓ బి సి సభలో ఓ బి సి లు ఎస్సీ ఎస్టీ మైనార్టీ లు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ కుల సంఘాలను చైతన్య పరిచి 14వ తేదీ జరగబోయే ఓ బి సి కుల ఆధారిత జన గణన జరిగే వరకు బీసీలందరూ చైతన్యమై ఇటువంటి సమావేశాలను జయప్రదం చేయాలని ఆ విధంగా వారు బీసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, డోన్ మండల కమిటీ సభ్యులు షేకున్ బి, లక్ష్మేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుని చేసేందుకే చంద్రబాబు, పంచసూత్రాలు ప్రవేశపెట్టారు : ప్రత్తిపాటి





శాశ్వతంగా కూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే అందరికీ న్యాయం జరుగుతుంది.

ఏడాదిన్నరలోనే నాయకుల ఆలోచనలు మారడం, పార్టీలకు, ప్రభుత్వానికి మంచిది కాదు

దింతెనపాడులో రూ.32 లక్షలతో నిర్మించే పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి, 'రైతన్నా మీకోసం' లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** రైతును రాజుగా మార్చాలన్న సత్సంకల్పంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయరంగంలో నూతన విధానాల అమలు చేసేలా రైతుల్ని ప్రోత్సహిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలం దింతెనపాడులో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, వ్యవసాయాధికారులు, సిబ్బందితో కలిసి రైతుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించిన అనంతరం గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవనం పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. తిమ్మాపురం గ్రామానికి నాలుగు లిఫ్టులు ఉన్నాయని, దింతెనపాడు లిఫ్టులకు సంబంధించిన మోటార్లు మార్చాల్సి ఉందని, రైతులు నూతన సాగువిధానాలతో లాభాలు పొందాలన్న సదుద్దేశంతోనే చంద్రబాబు పంచసూత్రాలను ప్రవేశపెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. తెలిసి..తెలిసీ నష్టం వచ్చే పంటలనే సాగుచేయడం రైతులు మానుకోవాలని, ఎప్పుడో ఒక ఏడాది వచ్చే లాభాలను దృష్టిలో పెట్టుకోవడం మంచి విధానం కాదన్నారు. ఏ పంటలు పండిస్తే, ,రైతులకు మంచి ధర లభిస్తుందో, అలాంటి వాటి సాగుపై రైతుల్ని మళ్లించాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనని ప్రత్తిపాటి చెప్పారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, పండించిన ఉత్పత్తుల్ని మార్కెట్ చేసుకోవడానికి వీలైన ఫుడ్ ప్రాసెసింగ్ వంటి సరికొత్త విధానాలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. కూరగాయలు పండించి మనకు అందుబాటులో ఉండే కళాశాలలు, ఇతర సంస్థలకు సరఫరా చేయడంపై రైతులు ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

### శాశ్వత అధికారంతోనే అందరికీ న్యాయం

ప్రజలకు మేలుచేసే రాజకీయాలు చేసినప్పుడే సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉంటామనే వాస్తవాన్ని కూటమి శ్రేణులు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ల కష్టాన్ని గమనించి గ్రామస్థాయిలో పార్టీల శ్రేణులు ఐకమత్యంతో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డాక దక్కిన అధికారంతో అందరికీ ఒకేసారి మేలు జరగాలంటే సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. శాశ్వత అధికారంతోనే అట్టడుగు వారికి కూడా న్యాయం జరుగు తుందన్నారు. ఏడాదిన్నరలోనే నాయకుల మధ్య అభిప్రాయబేధాలు రావడం సరైన పద్ధతి కాదన్న ప్రత్తిపాటి.. ప్రతి ఒక్కరూ సానుకూల వైఖరితో ఉండాలని, తమకు పనులు అవడం లేదన్న వ్యక్తుల అసంతృప్తి, వ్యవస్థలకు నష్టం చేకూర్చేలా ఉండకూడదని సూచించారు. దింతెనపాడు,తిమ్మాపురం గ్రామాలకు చెందిన ఎంతోమంది చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణల వద్ద పనిచేస్తున్నారని, వారందరి సహకారంతో, ఇంకా ఉన్నతస్థానాల్లోఉన్న పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వంటి వారి చేయూతతో గ్రామాల్ని బాగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. తెలుగుదేశానికి మెజారిటీ వచ్చే గ్రామం…తన సొంత గ్రామమైన దింతెనపాడు అభివృద్ధికి కుప్పం మున్సిపల్ కమిషనర్ గా ఉన్న శ్రీనివాసరావు చొరవచూపాలని, ముఖ్యమంత్రితో మాట్లాడి గ్రామపురోగతికి మరింత సహకారం అందించాలని ప్రత్తిపాటి సూచించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, మాణిక్యారావు, ఆతోట శ్రీను, చౌదరి, చంద్రకళ, పంచాయతీ రాజ్ డిఇ బాలకుమార్, ఎంపీడీవో హేమలత, అగ్రికల్చర్ ఏవో, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ సాయి నాట్యకళాశాల, నందికొట్కూరు, నంద్యాల బృందం వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గజవదన, ఓం నమశ్శివాయ, భో..శంభో, సదాశివ గంగాధర తదితర గీతాలకు తులసి, లక్ష్మీ, ధనుశ్రీ, హన్షిక, సర్వజ్ఞ తదితరులు నాట్యం చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమనిపేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సిద్ధంగా ఉండాలి

బి గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం

బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్



**నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలకు యువత సన్నార్థం కావాలని, రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా, మహనీయులను, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అత్యధికంగా బరిలో నిలిచి, గ్రామాల అభివృద్ధి యే యువతతో సాధ్యమవుతుందని ప్రజలను చైతన్యం పరుస్తూ, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమం అనేది విద్యార్థి, నిరుద్యోగ యువతతోనే ఉప్పెనెల ఎగిసిపడి యావత్ తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువత పాత్ర అమోఘం, అద్భుతమని నరేష్ అన్నారు తెలంగాణ ఉద్యమాన్ని, మహనీయుల స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉంటూ, ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, నాయకుల మాటలకు వారి ప్రలోభాలకు లొంగకుండా గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్క యువతి యువకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి యువ శక్తి సత్తా ఏంటో నిరూపించుకోవాలని నకిరేకంటి నరేష్ అన్నారు....

## రేషన్ బియ్యం అక్రమ తరలింపు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు..

సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ




**వెల్దుర్తి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాలకు చెందిన సివిల్ సప్లై నుండి ప్రభుత్వం నిర్ణయించిన లారీలో బియ్యం తరలించకుండా ఇష్టరాజ్యంగా ట్రాక్టర్లతో తరలిస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ ఆరోపించారు. గురువారం స్థానిక సివిల్ సప్లై అధికారులతో మాట్లాడారు. ప్రైవేట్ వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని తరలిస్తే బ్లాక్ మార్కెట్కు తరలించే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాలకు చెందిన డీలర్లు బ్లాక్ మార్కెట్కు డైరెక్ట్ గా తరలించిన దాఖలాలు ఉన్నాయన్నారు. సివిల్ సప్లై అధికారులు ప్రభుత్వం నిర్ణయించిన వాహనాల ద్వారానే తరలించాలని అన్నారు. ప్రైవేట్ వాహనాల ద్వారా తరలిస్తే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఆటో డ్రైవర్లకు భద్రత పై అవగాహన కార్యక్రమం : అర్బన్ సీఐ రమేష్



**చిలకలూరిపేట నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద గురువారం నాడు ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ సీఐ రమేష్ హాజరై, ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించాల్సిన ఆవశ్యకత గురించి సీఐ రమేష్ డ్రైవర్లకు వివరించారు. ముఖ్యంగా, నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోకూడదని, మరియు రాత్రి వేళల్లో మహిళా ప్రయాణికుల పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

### ట్రాఫిక్ నిబంధనలు, లైసెన్స్, పత్రాలు..

ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ మరియు వాహన పత్రాలు (అర్, సి .ఇన్సూరెన్స్) వెంట ఉంచుకోవాలి.సీట్ బెల్టు/హెల్మెట్ (వర్తించే చోట) ధరించడం విధిగా పాటించాలి.నిషేధిత ప్రాంతాల్లో పార్కింగ్ చేయకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా జాగ్రత్త వహించాలి. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, అలాగే పోలీస్ శాఖకు సహకరించడం యొక్క ప్రాముఖ్యతను సీఐ రమేష్ నొక్కి చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమం పట్టణంలో ఆటో డ్రైవర్లలో భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై మెరుగైన అవగాహన కల్పించేందుకు దోహదపడింది.కార్యక్రమంలో స్థానిక ట్రాఫిక్ పోలీసులు మరియు ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో జరుగుతున్న గోదావరి జోన్ మండల అధ్యక్షుల పప్రశిక్ష వర్గ్ లో భాగంగా, గోదావరి నది తీరాన యోగా కార్యక్రమం




**రాజమహేంద్రవరం నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** లోని గౌతమి ఘాట్ వద్ద గోదావరి జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్షణ వర్గ్ లో భాగంగా, గోదావరి నది తీరాన నిర్వహించిన యోగా కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు యోగా లో పాల్గొన్నారు ప్రశాంతమైన గోదావరి ఒడ్డున య్గొగా లో మండలం స్థాయి కార్యకర్తలుపాల్గొన్నారు. ఈసందర్భంగా బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ యోగా మన జీవన శైలి లో ఒక భాగం. యోగా ను ప్రపంచ దేశాల లో ఒక దినోత్సవం నిర్వహిస్తున్న విషయాన్ని వివరిస్తూ మన పూర్వీకులు మనకు అందించిన ఒక వైద్య విధానం గా పేర్కొన్నారు. యోగా ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వ వ్యాప్తం చేసారన్నారు,

## ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తొగర్చేడు విద్యార్థి



**క్రిష్ణగిరి నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యస్ జి ఎఫ్ అండర్ 14విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు తొగర్చేడు విద్యార్థి మోహన్ ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 పోటీలకు ఎంపికైన సందర్భంగా అభినందన సభ నిర్వహించి 7వ తరగతి విద్యార్థి మోహన్ తో పాటు పీడీ నాగ శ్రీనివాసులు లకు శుభాకాంక్షలు తెలిపారు. గత నెలలో కర్నూలు నగరంలో నిర్వహించిన ఎస్జిఎఫ్ అండర్ 14 హ్యాండ్ బాల్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచడంతో మోహన్ ను సెలెక్టర్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 28 నుండి అన్నమయ్య జిల్లా కలికిరి పట్టణంలో నిర్వహించే ఎస్జిఎఫ్ అండర్ 14 హాండ్ బాల్ పోటీలో పాల్గొనేందుకు మోహన్ పాఠశాల ఉపాధ్యాయులతో వెళ్లారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఏ. నాగరాజు, డి. రాములు, రవికుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైష్ణవానంద శ్రీధర్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికి రాజ్యాంగ రచన పుస్తకంఅందచేయాలన్న మంత్రి లోకేష్

హర్షం వ్యక్తంచేసిన దళిత గిరిజన సంఘాల నాయకులు



**రాజమహేంద్రవరం, నవంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ రచన పుస్తకాన్ని రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఉచితంగా పంపిణీ చేయాలని విద్య,ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించడంపట్ల దళిత గిరిజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన మాక్ అసెంబ్లీ సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నారా లోకేష్ మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు ముగ్ధుడై నేటి విద్యార్థిలే రేపటి దేశ రక్షకులని వారిని ప్రసంశించడమే కాక డాక్టర్ అంబేద్కర్ రాసిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు తెలుసుకోవాలని ఉద్దేశంతో వారికి అర్థమయ్యే రీతిలో భారత రాజ్యాంగాన్ని, దాని విశిష్టతను తెలియపరుస్తూ తెలుగు ఇంగ్లీషు భాషలలో 100 పేజీలు పుస్తకంగా రూపొందించి విద్యాశాఖ ద్వారా మాక్ అసెంబ్లీ లో పాల్గొన్నవిద్యార్ధులకు అందచేశారు. అంతే కాకుండా రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా ఈ పుస్తకాన్ని పంపిణీ చేయాలని ఆదేశాలను జారీ చేశారు.మంత్రి నారా లోకేష్ నిర్ణయంపట్ల దళిత గిరిజన నాయకులు కోరుకొండ చిరంజీవి, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘాల నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, కాకినాడజిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు దారా యేసురత్నం, ఉసురుమర్తి రామారావు, బిజెపి దళిత మోర్చ మండల అధ్యక్షులు అర్ధాలు కుమార్ బాబు, తెలుగుదేశం పార్టీ నగర ఎస్సీ సెల్ అద్యక్షులు చాపల చినరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు అజ్జరపు రమేష్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మోత నాగలక్ష్మి, మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగు కుమారి, అర్యాపురం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బెల్లంపల్లి నియోజకవర్గం,స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ

నియోజకవర్గంలో పునర్ వైభవానికి పావులు కదుపుతున్న నియోజకవర్గ తెలుగుదేశం క్యాడర్

42% రిజర్వేషన్ పట్ల బీసీలతో నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



**బెల్లంపల్లి నవంబర్ 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మనీ రామ్ సింగ్ హాజరయ్యి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ..రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్ వైభవాన్ని సంతరించుకుంటుందని దాంట్లో భాగంగానే బెల్లంపల్లి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా పోటీ చేయడానికి బెల్లంపల్లి కమిటీ నిర్ణయం తీసుకొని తమ కేడర్ను సర్పంచులుగా పోటీగా నిలబెడుతున్నామని,దీనికి ఏ పార్టీ వైపు పోకుండా ఎంతో నిజాయితీతో చిత్తశుద్ధితో తెలుగుదేశం పార్టీ ఆశయాలను నమ్మి ఇంకా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న కార్యకర్తలు ఉన్నారని వారందరూ మననియోజక వర్గం లో పోటీ చేస్తున్న మన అభ్యర్థులను బలపరిచి గెలిపించుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీసీల రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కపట నాటకాలు కట్టిపెట్టి 9,వ షెడ్యూల్లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న స్థానాలను త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీ. మనిరాంసింగ్ టీ ఎన్ టీ యూ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామ టెంపుల్ హరిబాబు బెల్లంపల్లి మండల అధ్యక్షులు గోమాస వెంకటేష్ మండల యువజన నాయకులు బొల్లు మల్లయ్య బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు బత్వాన్పల్లి అధ్యక్షులు ఆర్ వెంకటి పటేల్ సుధాకర్ బెల్లంపల్లి పట్టణ యువజన నాయకులు ఎస్ కే అస్గర్ బాషా, మదాసి గోపాల్, పుల్లూరి పోశం,బీ.సత్యనారాయణ, దుర్గం భూషణ్, బెల్లంపల్లి పట్టణ ఆర్గనైజర్ జెట్టి దుర్గయ్య,ఎం.రాజయ్య, ఆర్. గంగాధర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

శుక్రవారం 28-11-2025

## భారత్‌కు పాశుపతాస్త్రాన్ని అందించిన రష్యా..

# పాక్-చైనా వెన్నులో మొదలైన వణుకు..!



ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం %ాబ-57జు% ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. భారతదేశ సూపర్-30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను కలిగి ఉంటుంది. వాటిలో -ఆధారిత రాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్-30 ప్రోగ్రామ్‌తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్-టు-ఎయిర్, ఎయిర్-టు-సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. సమర్పణ సూపర్-30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది విమానాల అప్‌గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్-30 జెట్‌లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్‌లకు ఉపయోగపడుతుంది. ఈ అనుసంధానం భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుండి గాలికి క్షిపణి, గాలి నుండి ఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది

### ప్రత్యేకత ఏమిటి?

ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్‌లో అమర్చిన క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. భారతదేశ సూపర్-30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను కలిగి ఉంటుంది. వాటిలో ఆధారిత రాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్-30 ప్రోగ్రామ్‌తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్-టు-ఎయిర్, ఎయిర్-టు-సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. సమర్పణ సూపర్-30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది విమానాల అప్‌గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్-30 జెట్‌లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్‌లకు ఉపయోగపడుతుంది. ఈ అనుసంధానం భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుండి గాలికి క్షిపణి, గాలి నుండి ఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా %ాబ-57జు%లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది

### ప్రత్యేకత ఏమిటి?

ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్‌లో అమర్చిన క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.


## ఇది సామాన్యుల పెన్షన్ పథకం

# ప్రతి నెలా రూ.5 వేలు మీవే..!




ప్రతి ఒక్కరూ తమ విశ్రాంత జీవితం ప్రశాంతంగా, హాయిగా గడవాలని కోరుకుంటారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆశిస్తారు. దాని కోసం ఉద్యోగం చేస్తుండగానే వివిధ రిటైర్మెంట్ పథకాల్లో పెట్టుబడులు పెడతారు. వాటి నుంచి వచ్చే సొమ్ముతో వారికి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భరోసా లభిస్తుంది. ఈ విధంగా ఉద్యోగులు, వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అసంఘటిత రంగ కార్మికులకు ఇవేమీ తెలియదు. వారికి రోజు వారీ వచ్చే కూలి తక్కువ కావడంతో జీవనానికే ఆ డబ్బులు సరిపోతాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి వారందరికీ అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) అండగా నిలబడుతోంది. ఆ పథకంలో ప్రతి నెలా రూ.5 వేలు పింఛన్ రావాలంటే ఏమి చేయాలో తెలుసుకుందాం. వీధి వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు, వ్యవసాయ కార్మికులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, మత్స్యకారులు, రిక్షా తొక్కేవారు.. వీరందరూ అసంఘటిత రంగ కార్మికుల కిందకు వస్తారు. వీరందరికి అటల్ పెన్షన్ యోజన పథకం వర్తిస్తుంది. దీనిలో చేరిన వారు చెల్లించే చందా, వారి వయసు ఆధారంగా నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకూ పింఛన్ పొందవచ్చు. వయసు పెరిగిన తర్వాత శాశ్వత ఆదాయం లేనివారి కోసం ప్రత్యేకంగా దీన్ని రూపొందించారు. అయితే ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్), ఈఎస్ఐసీ, జాతీయ పెన్షన్ పథకం (ఎన్ పీఎస్) పరిధిలో ఉన్నవారు అర్హులు కాదు. ఆదాయపు పన్ను చెల్లించే వారికి సైతం అవకాశం లేదు . ఇతర ప్రభుత్వ పింఛన్ పథకాల నుంచి ప్రయోజనాలు పొందకూడదు. ఈ పథకంలో చేరిన వారికి 60 ఏళ్లు పూర్తయిన తర్వాత ప్రతి నెలా పింఛన్ వస్తుంది. ఆ మొత్తం మీ వయసు, మీరు కట్టే చందా బట్టి లెక్కిస్తారు. అయితే నెలకు రూ.2 వేలు పింఛన్ పొందే కేటగిరిలో ఉన్నవారు దాన్ని రూ.ఐదు వేలు పెంచుకునేందుకు అవకాశం ఉంది. దాని కోసం ఏపీవై ఖాతాను తెరిచిన బ్యాంకు శాఖ, ఆర్థిక సంస్థను సంప్రదించాలి. పింఛన్ పెంపునకు దరఖాస్తు పూర్తి చేయాలి. మీ వయసు, మీరు ఎంచుకున్న పింఛన్ ప్రకారం ప్రతినెలా ఎంత చందా కట్టాలో చెబుతారు. ఆ మొత్తం ప్రతి నెలా ఆటోమేటిక్ గా మీ బ్యాంకు ఖాతా నుంచి చెల్లించే ఎంపిక కూడా ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 7.65 కోట్ల మందికి పైగా ప్రజలు అటర్ పెన్షన్ యోజన లో చేరారు. వీరి ద్వారా మొత్తం డిపాజిట్లు రూ.45,974.67 కోట్లకు పెరిగాయి. వీటిలో మహిళల భాగస్వామ్యం సుమారు 48 శాతం ఉండడం అభినందనీయం. దీని ద్వారా వారందరికీ ముసలితనంలో ఆర్థిక భరోసా లభిస్తుంది. అటల్ పెన్షన్ యోజనను 2015 మే నెలలో ప్రారంభించారు. దీన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్ డీఏ) కింద నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్ పీఎస్) ద్వారా నిర్వహిస్తారు. ఈ పథకానికి 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వయసున్న వారు అర్హులు. కనీసం 20 ఏళ్లు చందా చెల్లించాలి.

## వధూవరులను ఆశీర్వదించిన మామిడి....



**వలిగొండ నవంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోకారం గ్రామ మాజీ సర్పంచ్, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు సిర్పంగి శ్రీరాములు కుమార్తె వివాహం గురువారం నాడు వలిగొండ మండల కేంద్రంలోని దోనూరు ప్రతాపరెడ్డి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



నేటి యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు..ఆరోగ్యాన్ని గుల్ల చేసే కారకాల్లో పొగాకు ముందు వరుసలో ఉంటుంది. దీని వినియోగం మొత్తం ఆరోగ్యానికి హానికరం అని మనందరికీ తెలిసినప్పటికీ.. జీవనశైలిలో వీటి వినియోగాన్ని దూరం చేయడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు పొగాకు వాడకం వల్లే సంభవిస్తున్నాయి. నిజానికి, ధూమపానం మానేయాలని నిర్ణయించుకున్న క్షణమే శరీరం నిమిషాల్లోనే నయం కావడం ప్రారంభిస్తుంది. మళ్లీ జీవితంలో పొగాకు ముట్టుకోకుండే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. 20 నిమిషాలు, 12 గంటలు, 9 నెలలు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల తర్వాత.. ఇలా ఏ స్థాయిలో ధూమపానం మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో కూడా నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో కలిగించే మార్పులు భవిష్యత్తులో ధూమపానం మానేయడానికి మనల్ని ప్రోత్సహిస్తాయి. ధూమపానం మానేసిన 20 నిమిషాల్లోనే, హృదయ స్పందన రేటు, రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటం ప్రారంభమవుతుంది. సిగరెట్ పొగలో కనిపించే కార్బన్ మోనాక్సైడ్ అనే హానికరమైన వాయువు, ధూమపానం మానేసిన 12 గంటల తర్వాత రక్తప్రవాహంలోకి వెళ్లడం ప్రారంభిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. గుండె, ఊపిరితిత్తులపై భారాన్ని తగ్గిస్తుంది. అదే ధూమపానం మానేస్తే.. 24 గంటల తర్వాత గుండెపోటు ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. పొగాకు ద్వారా ప్రవేశించే విష పదార్థాలను శరీరం స్వయంగా శుభ్రపరుస్తుంది. ధూమపానం మానేసిన 48 గంటల తర్వాత నరాల చివరలు పునరుత్పత్తి చెందడం ప్రారంభిస్తాయి. దీని వలన రుచి, వాసన తెలిపే ఇంద్రియాలు మెరుగుపడతాయి. ఈ సమయానికి నికోటిన్ అంతా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ధూమపానం మానేసిన 1 నుంచి 3 నెలల తర్వాత ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడటం ప్రారంభమవుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. శారీరక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ స్థిరీకరించబడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులలో సిలియా అని పిలువబడే చిన్న వెంట్రుకల లాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవి ధూమపానం మానేసిన 9 నెలల తర్వాత తిరిగి పెరగడం, సరిగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దగ్గు, శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. ధూమపానం మానేసిన ఏడాది తర్వాత, ధూమపానం చేసేవారితో పోలిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి తగ్గుతుంది. గుండె, రక్త నాళాలు, ఊపిరితిత్తులు తమను తాము మరమ్మతు చేసుకుంటూనే ఉంటాయి. 5 ఏళ్ల తర్వాత పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం క్యాన్సర్ల ప్రమాదాలు కూడా బాగా తగ్గుతాయి. ధూమపానం మానేసిన పదేళ్ల తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో చనిపోయే ప్రమాదం సగానికి సగం తగ్గుతుంది. స్వరపేటిక, క్లోమ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ధూమపానం మానేసిన 15 నుంచి 20 సంవత్సరాల తర్వాత కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం సాధారణ స్థితికి చేరుతుంది. స్ట్రోక్, అనేక రకాల క్యాన్సర్ల దీర్ఘకాలిక ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి.

# అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసాన్ని నిలిపి వెయ్యాలి

మాస్టర్ ప్లాన్లు బహిర్గతం చేయాలి.

అఖిలపక్ష సమావేశం పెట్టి చర్చించాలి.

నష్టపోయిన బాధితులకు

పునగావాసం,నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.

దశల వారీ పోరాటాలకు పిలుపు




**బెల్లంపల్లి నవంబర్ 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం సిపిఎం బెల్లంపల్లి పట్టణ,ఏరియా కమిటీ ఆధ్వర్యంలో చల్లురి దేవదాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఎస్సీ కమ్యూనిటీ హాల్లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి గుమాస అశోక్ హాజరై వారు మాట్లాడారు..ఈ సమావేశానికి బెల్లంపల్లి పట్టణంలోని వ్యాపారులు,బాధితులు హాజరయ్యారు.బెల్లంపల్లి పట్టణంలో రోడ్ల వెడల్పు పేరుతో ప్రభుత్వం అధికారులు విధ్వంసానికి పాల్పడుతూ బెల్లంపల్లి పట్టణ ఉనికినే లేకుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.నెల రోజుల క్రితమే అనేక షాపులను,చిరు దుకాణాలను కూల్చివేసి వందలాది మందిని రోడ్డుపాలు చేయడం జరిగింది. నేటికీ బాధితులను ఆదుకునే చర్యలు చేపట్టలేదు.మరోపక్క ఇతర ప్రాంతాల్లో షాపులను ఇళ్లను కూల్చివేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.వీటిని వెంటనే విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.ప్రభుత్వానికి,అధికారులకు బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి పైన శ్రద్ధ ఉంటే వెంటనే మాస్టర్ ప్లాన్ ను బహిర్గతం చేసి అఖిలపక్ష సమావేశం పెట్టి చర్చించాలని సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.వేలాది మందికి ఉపాధి చూపెడుతున్న బెల్లంపల్లి పట్టణం కూల్చివేతలతో నిర్వీర్యం కాబోతోంది.దీన్ని ఆపావలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పైననే ఉన్నది.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోకపోవడం తనకు సంబంధం లేదన్నట్టుగా ఉండడం సూచనీయం తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకొని సమస్యకు పరిష్కారం చూపెట్టాలని కోరుతున్నాం



**రేపటి నుండి దశలవారీగా ఆందోళన,**

పోరాట కార్యక్రమాలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం చేసింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ రోడ్డు వెడల్పు బాధితుల పోరాట కమిటీని 30 మందితో ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్ గా చల్లూరి దేవదాస్,కో కన్వీనర్లుగా రామ్మోహన్,శకుంతలను ఎన్నుకోవడం జరిగింది.నవంబర్ 28 నుంచి నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయం చేసుకోవడం జరిగింది.దశలవారి పోరాటకి కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాగం శ్రీకాంత్,వ్యాపారులు మేకల రాజన్న,బొనగిరి సురేష్, రమేష్,శకీల్,ఖాజా బాబా,మనసాని సురేష్ బాబు,సీ హెచ్.శ్రీకాంత్, డీ.వెంకటేశ్వర్లు,కిషన్,సాదిక్,వెంకటేష్,ఇందారపు భీమక్క,రాజేశం,జిలానీ పాషా తదితరులు పాల్గొన్నారు...

# బ్యాంకు లాకర్లకు ఎంత చార్జీ కట్టాలో తెలుసా.. ఆ బ్యాంకులో తక్కువ అద్దె



మానవులకు, బ్యాంకులకు విడదీయలేని సంబంధం ఉంది. మన జీవితంలోని ప్రతి సందర్భంలోనూ వీటితో అవసరం ఏర్పడుతుంది. మనిషి అత్యంత భద్రమైన ప్రదేశాలుగా భావించే వాటిలో బ్యాంకులు ముందు వరసలో ఉంటాయి. అందుకనే బ్యాంకులు అందించే వివిధ ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలకు పూర్వకాలం నుంచి ఇప్పటికీ ప్రజల ఆదరణ కొనసాగుతోంది. వాటిలోనే డబ్బులను పెట్టడానికి ప్రజలు ఇష్టపడతారు. అలాగే బ్యాంకు లాకర్లు లేదా సేఫ్ డిపాజిట్ లాకర్లలో మనం అనేక ముఖ్యమైన, విలువైన వస్తువులు, పత్రాలు దాచుకుంటూ ఉంటాం. ఒకరకంగా చెప్పాలంటే ఇంటి కన్నా బ్యాంకులే సురక్షితమని నమ్ముతాం. ఈ నేపథ్యంలో బ్యాంకు లాకర్లు అంటే ఏమిటి, వాటి వినియోగించుకుంటే చార్జీలు ఉంటాయా, అతి తక్కువ చార్జీ వసూలు చేసే బ్యాంకుల వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. మనం ఎంత ఖర్చు పెట్టి ఇల్లు కట్టుకున్నా సరే, కొన్ని వస్తువులను బ్యాంకు లాకర్లలో ఉంచడానికి ఇష్టపడతాం. ముఖ్యంగా బంగారు ఆభరణాలు, విలువైన పత్రాలు, పిల్లల వీలునామాలు తదితర వాటిని బ్యాంకు లాకర్లలో దాచుకుంటాం. అవి ఇంటిలో ఉంటే దొంగలు పడి దోచుకుంటారనే భయం ఉంటుంది. దీంతో బ్యాంకు లాకర్లు సురక్షితమైన ప్రదేశం అని చెప్పవచ్చు. లాకర్లను వివిధ బ్యాంకులు అద్దెకు ఇస్తాయి. వీటిలో మనం విలువైన వస్తువులు దాచుకోవచ్చు. వీటి తాళాలను బ్యాంకు, మనమే తీయగలం. మన దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకుల్లోనూ లాకర్ల సదుపాయం ఉంది. లాకర్ పరిమాణంతో పాటు బ్యాంకు ఉన్నప్రదేశం బట్టి వాటి అద్దె ఆధారపడి ఉంటుంది. గ్రామం, నగరం, మెట్రో సిటీ తదితర వాటి ఆధారంగా చార్జీలు వసూలు చేస్తారు. పట్టణాలతో పోల్చితే గ్రామీణ బ్యాంకు శాఖల్లో తక్కువ అద్దె ఉంటుంది. లాకర్లపై వివిధ బ్యాంకులు వసూలు చేస్తున్న వార్షిక అద్దె వివరాలు ఇలా ఉన్నాయి. వీటికి జీఎస్ టీ అదనంగా చెల్లించాలి.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)

ఎస్బీఐలో చిన్న లాకర్ కు అర్బన్ ఏరియాలో రూ.1500, గ్రామీణ ప్రాంతంలో రూ.వెయ్యి, మీడియం లాకర్ కు అర్బన్ ఏరియాలో రూ.3 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 వేలు, పెద్ద లాకర్ కు అర్బన్ లో రూ.6 వేలు, గ్రామాల్లో రూ.5 వేలు, అతి పెద్ద లాకర్ కు అర్బన్ లో రూ.9 వేలు, గ్రామాల్లో రూ. 7 వేలు చెల్లించాలి.

### హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు

హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో ఆరు రకాల సైజుల్లో లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అతి చిన్న లాకర్ కు రూ.1100 (అర్బన్), రూ.550 (గ్రామం), చిన్న లాకర్ కు రూ.1650 (అర్బన్), రూ.850 (గ్రామం), మీడియం లాకర్ కు రూ.3 వేలు (అర్బన్), రూ.1250 (గ్రామం), ఎక్స్ ట్రా మీడియం లాకర్ కు రూ.3300 (అర్బన్), రూ.1500 (గ్రామం), పెద్ద లాకర్ కు రూ.7 వేలు (అర్బన్), రూ.3300 (గ్రామం), అతి పెద్ద లాకర్ కు రూ.15 వేలు (అర్బన్), రూ.9 వేలు(గ్రామం) చొప్పున చార్జీలు వసూలు చేస్తారు.

**భారత్‌కు అందించిన రష్యా.. ఇక శత్రువులకు చుక్కలే!**

గుడ్ న్యూస్.. తగ్గిన ఎల్‌పీజీ గ్యాస్ ధర.. ఏ నగరాల్లో ఎంత ఉందంటే.

బంగారం కొనాలనుకుంటున్నారా..? తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే

### ఐసీఐసీఐ బ్యాంకు

నాలుగు రకాల సైజుల్లో ఈ బ్యాంకు లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అర్బన్, గ్రామాల వారీగా వాటి చార్జీలు వసూలు చేస్తారు. చిన్నలాకర్ కు రూ.3 వేలు, రూ.1200, మీడియం లాకర్ కు రూ.6 వేలు, రూ.2500, పెద్ద లాకర్ కు రూ.పదివేలు, రూ.4 వేలు, అతిపెద్ద లాకర్ కు రూ.16 వేలు, రూ.10 వేలు చొప్పున ఏడాదికి వసూలు చేస్తారు.

### యాక్సిస్ బ్యాంకు

యాక్సిస్ బ్యాంకులో చిన్న లాకర్ రూ.3105, రూ.1500, మీడియం లాకర్ రూ.6900, రూ.2200, పెద్ద లాకర్ రూ.11,800, రూ.5 వేలు, అతి పెద్ద లాకర్ రూ.14,256, రూ.10 వేల అద్దె ఉంటుంది.

### పంజాబ్ నేషనల్ బ్యాంకు

పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్ బీ)లో చిన్న లాకర్ కు రూ.1250 (సెమీ, అర్బన్), రూ.2 వేలు (అర్బన్, మెట్రో), మీడియం లాకర్లకు రూ.2500, రూ.3500, పెద్ద లాకర్ కు రూ.3 వేలు, రూ.5500, చాలా పెద్ద లాకర్ కు రూ.6 వేలు, రూ.8 వేలు, అతి పెద్ద లాకర్ కు రూ. పదివేలు చొప్పులు చార్జీలు వసూలు చేస్తారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559